# మిసిమి

మాస పత్రిక

నవంబర్-2000



వెల-రూ. 8/-

# చిత్రకారుని గురించి



చార్డిన్ ( 1699 - 1779)

ఛార్డిన్ పద్దెనిమిదో శతాబ్దికి చెందిన గొప్ప ఫ్రెంచ్ వైయక్తిక శైలి చిత్రాలను చిత్రించడంలో మొనగాడు. బౌషర్, ఫ్రగొనార్డ్‌లకు సమకాలీనుడే అయినా, ఆ రోజుల్లో అతిగా అలంకృతంగా ఉండే రొకొకొ శైలి ప్రాచుర్యంలో ఉన్నా; కామ, పురాణ సంబంధ విషయాలను చిత్రీకరించడం ఫ్యాషన్ అయినా, ఇతడు మాత్రం ప్రశాంత నిశ్చల జీవితాలను, సంసార పక్ష దృశ్య ప్రక్రియలను, శైలులను చిత్రించి గొప్ప కళాకారుడై పోయాడు. ఇతడి చిత్రాలలో ఉండే సరళత, సూటితనం, సహజత్వం మధ్య తరగతి వాళ్ళను, కులీనులను ఒకే విధంగా ఆకర్షించాయి.

ఛార్డిన్ తన జీవిత కాలంలో ఎప్పుడూ పారిస్‌ను వదిలి బయటికి వెళ్ళలేదు. తన కళకు ఉత్తేజం కోసం విదేశీ యాత్రలు చేయలేదు. ప్రాచీన కళాఖండాలలోకి మునకలు వేయలేదు. తనకు కావలసిన ఉత్సుకతను శుభ్రంగా నీట్‌గా సర్దిన తన ఇంటి నుంచే పొందాడు. చిత్రించడానికి అతడికి విషయం **(Subject)** ముఖ్యం కాదు. రంగుల మేళవింపు, వాటి సమవాయం, ధ్వని ముఖ్యం. ఈ విషయాల్లో అతనితో తూగే వాళ్ళు అతికొద్ది మంది మాత్రమే.

ఛార్డిన్ తొలి దినాల్లో వంటగదిలో వాడే వంట పాత్రల లాంటి నిశ్చల వస్తువులను, మాంసం, కూరగాయలను తన చిత్రణకు ఎంచుకొన్నాడు. విమర్శకులు అప్పుడే అతని అద్వితీయమైన చిత్రాలలో ఉండే తూకం, ప్రశాంతతను గుర్తించారు. ఆడంబరం, నటన లేని అతడి ఈ చిత్రాలు ఒక దశకం పాటు బహుళ ప్రాచుర్యాన్ని పొందాయి.

తరవాత 1730ల చివరి సంవత్సరాలలో మనుషుల బొమ్మలను చిత్రించడం మొదలు పెట్టాడు. ఏమి చేసినా అతడు ఆ కుటుంబ సరళ, సూటి, ప్రశాంత వాతావరణాన్ని ప్రతిబింబించకుండ వదలలేదు.

ఇతడు 1699లో పారిస్‌లో పుట్టాడు. 1728లో అకాడమీ సభ్యుడయ్యాడు. మార్గరెట్ సెయింటార్డ్‌ను 1731లో పెళ్ళి చేసుకున్నాడు. ఈమె 1735లో చనిపోగా 1744లో ఫ్రాంక్ మార్గరిట్ పొజిని రెండో వివాహం చేసుకున్నాడు. 1779లో పారిస్‌లో తుది శ్వాస విడిచాడు.

ముఖచిత్రం: **ప్రార్థన చెప్పడం**

ఛార్డిన్ చిత్రించిన చిత్రాలలో కెల్ల బహుశ ఇది అత్యంత ప్రసిద్ధమైంది. దీనిని అతడు జీవించి ఉండగానే, స్త్రీకి అలంకారాలనదగిన క్రమశిక్షణ, ప్రశాంతత, పవిత్రతలతో గూడిన నీతి కథలతో పోల్చారు. ఆ చిన్న పిల్ల ప్రార్థన నట్టు నట్టుగా చెప్పే ప్రయత్నాలను అంతకంటె కొంచెం పెద్ద పిల్ల అవలోకించే విధానాన్ని ఈ చిత్రంలో ప్రత్యేకంగా బాగా చూపెట్టాడు.

# మిసిమి

**"All that we are is the product of what we have thought" is "We are what we think." - Dammapada.**


సంపుటి 12 | నవంబరు 2000 | సంచిక 11

వ్యవస్థాపక సంపాదకుడు : **డాక్టర్ రవీంద్రనాథ్ ఆలపాటి**


## విషయ సూచిక


**Who's Who In Hell**

కవిత్వము – ఊహ - డా॥ యు. ఏ. నరసింహమూర్తి

'మూర్ఖత్వమే మానవజాతి వినాశానికి కారణం' - కె. కృష్ణమూర్తి

కాలాన్ని కాచి ఒడబోసిన కవి – వసీరా - మానాపురం రాజాచంద్రశేఖర్

మానవ విజయ విహారం - డా॥ దేవరాజు మహారాజు

ప్రపంచ శాంతికి కావాలి అంతరంగ శాంతి - మిసిమి వర్క్‌షాప్

మహాభారతం – రామాయణం - డా॥ పెదపాటి నాగేశ్వరరావు



విడిప్రతి రూ. 8/- వార్షిక చందా రూ. 100/- విదేశీయులకు $ 20

ముఖచిత్రం : **ప్రార్థన చెప్పడం**

Printed & Published by BAPANNA ALAPATI at Kala Jyothi Process Ltd.,
1-1-60/5, R.T.C. X Roads, Musheerabad, Hyd - 20. Ph. 7645536
E-mail : misimi_m@hotmail.com

సంపాదకుడు : **అన్నపరెడ్డి వెంకటేశ్వర రెడ్డి**

# WHO'S WHO IN HELL

"నరకంలో ఎవరెవరు" అనే పన్నెండు వందల పైచిలుకు పేజీల అంతర్జాతీయ డైరెక్టరీలో చరిత్రకందిన కాలం నుంచి నేటి వరకు ఉన్న హేతువాదుల స్వేచ్ఛాచింతనల **(Free thinkrs)** నాస్తికుల గురించి ఎన్నో ఏళ్ళుగ కృషి చేసి రాశారు. మామూలుగా సాధారణ జనులు పైన పేర్కొన్న మూడు తరహాల వారు మరణానంతరం నరకానికి పోతారని భావిస్తారు. అందుకని రచయిత వ్యంగ్య వచనా వైభవంతో **"Who's is Who in Hell"** అని తన గ్రంథానికి నామకరణం చేయడం జరిగింది. 'మిసిమి' వ్యవస్థాపకులు డా॥ ఆలపాటి రవీంద్రనాథ్, ప్రస్తుత సంపాదకులు అన్నపరెడ్డి వెంకటేశ్వర రెడ్డి గార్ల పేర్లు ఈ గ్రంథంలో చోటు చేసుకోవడం విశేషం **- సం.**

**Acharya, N.K.** (1923 -     )
Acharya, a member of the Andhra Pradesh Rationalist Association in Hyderabad, India, was secretary of the Indian Rationalist Association from 1967 to 1971. A retired lecturer in physics, he was editor of *Indian Rationalist* from 1967 to 1971.

**Aramalla, Purnachandra** (20th Century)
Originally from Andhra Pradesh State in India, Aramalla has long been active in Indian rationalist and humanist circles. He is author of *Nature, Life, and Man (Prakruti, Jeevamu, Manavudu, 1984); What the Modern Science Tells Us? (Aadhunika Vijnanam Emi Cheputondi?*, 1993); and numerous articles. Before coming to New York in 1984, he taught at Andhra University in Indian for several years and currently is owner of two pharmacies in New York City

Aramalla is the son of a popular teacher, history lecturer, and rationalist: Koti Reddi Aramalla (1923 -     ) {WAS, interview}

**Avula, Gopala Krishnamurthy** (20th Century)
Avula, a founding member of the Indian Rationalist Association, was its vice-president from 1955 to 1966.

**Gogineni, Rajaji Ramanadha Babu** (1968 -     )
Babu, as most people call Mr. Gogineni, was once was the youngest certified French language teacher in Hyderabad, India. He served as Joint Secretary of the Indian Radical Humanist Association until his 1996 appointment as Executive Director of the International Humanist and Ethical Union. As such, he is one of the best-known humanists in international circles.

At the time of moving to London, Babu was founder General Secretary of the South Asia Humanist Networks; Trustee of the Indian Renaissance Institute; a secretary of the Indian Radical Humanist Association; and General Secretary of the Rationalist Association of India.

He has contributed articles to the French and English language press in India and Europe and co-edited two books, *Rationalist Essays* published in Chirala and *The Humanist Way*. Babu has participated in international humanist conferences at Brussels in 1990, in Amsterdam in 1992, in Mexico City in 1996, and in Mumbai in 1999. He became editor in 1999 of the *International Humanist News* as well as the husband of Sahana, an award-winning presenter on Telugu Satellite Channel Gemini TV.

In Birmingham, England, at the centenary conference of the Rationalist Press Association in 1999, Babu, who thinks one's outlook would do well to include humor, jocularly entitled his lecture, "Humanism and Ketchup." He is a signer of Humanist Manifesto 2000. His e-mail: babu@iheu.org. *{International Humanist News, December 1996}*

**Gora (Goparaju Rama-chandra Rao)** (1902–1975)
Editor of *The Atheist* and founder and head of the Atheist Center in Vijayawada, India, Gora developed a social, political, and economic program there. He fought not only superstition but also the system castes. He has written, "Faith is an expression of the slave mentality" and "The essence of atheism is freedom of man … Its objective is equality, its method sincerity, its instrument political action, its motor moral freedom." He is included by Jose M.F. Santana in the Swedish *Uskonnottomien Kalenteri* (The Non-Believer's Calendar, 1983). According to Deodhekar, "The reforms Gora fought for, such as the abolition of the caste system, with its inhumane

system of untouchability, were also championed by theists such as Gandhi. But Gora's challenge was more fundamental. The root cause of social ills for Gora was the belief in God, which implied subordination of man to the divine will or *karma* or fate. He fearlessly and persistently demanded the uprooting of this unfounded belief, thus restoring self-confidence and free will to men and women."

In 1990, on its Golden Jubilee, the Atheist Centre was visited by a number of foreign dignitaries – from England there were Barbara Smoker, President of the National Secular Society; Dr. Harry Stopes-Roe, former Chairman of the British Humanist Association; Eric Stockton, Editor of the Scottish Humanist; and Jim Herrick. The celebration was presided over by Prof. Sir Hermann Bondi, President of the Rationalist Press Association. Said Bondi, "The Atheist Centre is an example which humanists throughout the world can quote from morn to night to demonstrate that our attitude can produce beneficial results. It's the best known example in the world of what unbelief can do for mankind." (*New Humanist,* May, 1990). Gora was a founding member of the Indian Rationalist Association. (See entries for Ramendra and for G. Vijayam.) {EU, Govind N. Deodhekar; FUK; HNS2; PK}

### *CHARVAKA*

A Telugu monthly, Charvakam is at B. Ramakrishna, Nidamarru, Mangalagiri 522 503, India

**Baksh. S.A.** (20th Century)

Baksh was a Vice President of the Andhra Pradesh Chapter of the Indian Radical Humanist Association.

**Gora, Saraswati** (1912 - )

Gora, with her husband, founded the Atheist Centre in Vijayawada, India. At a November, 1992 conference on social progress and women, she and her husband were described as "champions of human equality and human liberation" who "worked vigorously for the development of women as equal partners in progress".

At the 1996 Fourth World Atheist Conference, she stated that "Human welfare is of paramount importance for us. Atheism is universal, transcending all boundaries. It is human centered. It aims for all round development of the personality. Human freedom and human dignity must be achieved.... Atheism is not an armchair philosophy or mere criticism of god or religion. It is a way of life to increase the moral freedom of the individual. Atheism is comprehensive in its approach and outlook." In 1997 in Bombay, she was awarded the Jankidevi Award for her work in behalf of socio-economic change in rural India. In 1998 she was awarded by the Telugu University of Hyderabad the Kaviraju Tripuraneni Ramaswami Chowdary Award for the promotion of rationalism. {*The Atheist*, February 1997; *New Humanist*, February, 1996}.

**Jayagopal** (20th Century)

For the Atheist Society of India, Jayagopal edited *Age of Atheism* (1974 – 1979) and in Telugu *Nasthika Yugam* (1972 – 1979).

### ATHEIST CENTRE

The oldest existing atheist organization in India is the Atheist Centre (Benz Circle, Vijayawada 520 010, India). It was founded in 1940 by Gora and Saraswathi Gora, and its current president is Gora's son, Lavanam.

In 1996, the center was co-host with the Periyar Rationalist Movement of India of the fourth World Atheist Conference. Delegates were told of the center's large projects and facilities, including economic development, education, health, disaster relief, and social transformation. One of the programs serves 200,000 people in 150 villages

Describing the conference, Jerry Rauser of Minnesota commented that upon visiting in Madras the one-day State Rationalist Conference that followed, the foreign delegates were impressed by the dynamism of the Indian non-theists.

At the statue of Periyar, they read aloud, even screamed, the saying on the base: "There is no God. There is no God. There is no God at all. He who invented God is a fool. He who propagates God is a scoundrel. He who worships God is a barbarian."

The Centre conducts intercaste marriages, criticizes religious taboos, organizes beef and pork suppers at which both Hindu and Muslim supporters can be challenged, acts to help child prostitutes, and opposes child marriages. It also conducts a campaign to promote the scientific outlook and rational thinking. Witchcraft and sorcery, which survive in rural life, are exposed with the cooperation of the Indian Medical Association.

An associated organization – the Arthik Aamata Mandal (Association for Economic Equality) – is devoted to comprehensive rural development. (See entries for Gora and Lavanam.) {FD; *New Humanist*, February 1996; HNS2}

**Kotaiah, Narra** (20th Century)

Kotaiah, proprietor of Acme Tiles in Hyderabad, India, is an active member of the Andhra Pradesh Rationalists Association. He has been vice president of the Andhra Pradesh Chapter of the Indian Radical Humanist Association.

**Latha, Chandra** (20th Century)

Latha is a rationalist from Hyderabad, India, the author of *Seeds of Fertile Soil* and winner of a $3,000 prize by the Telugu Association of North America for her novel written in the Telugu language. The work is partly autobiographical, covers three generations of one family, and details a humanist hero's attempts to deal with superstitions and violence. {*International Humanist News*, September, 1997}

**Lavanam, Hemalata** (20th Century)

In Vijayawada, India, Lavanam edited *Insaan* (1956 – 1962) and the monthly *Atheist* (1969 to the present). Sometimes described as "the Robert Ingersoll of India," "a Gandhian atheist," and "a most visionary and humanitarian human," Lavanam spoke in 1993 to Massachusetts humanists and, as head of India's Atheist Center, in 1996 she spoke on "Positive Atheism for a Positive Future" at the fourth World Atheist Conference which was held in India and of which she was a co-convener. She pointed to those pessimistic religious people who on the approach of the second millennium prophesied Armageddon and Doomsday and said that on the contrary we needed to give hope to humanity that the future would be bright and positive. Today's atheists, she advised, have a double role to play: they have to save humanity from pessimistic adventurism and to invent and promote tools to build a positive future in every walk of life. Now it is the responsibility of atheists to take positive strides toward promoting universal humanism and universal human identity without which it would become impossible to save even our physical and social environment. Atheists must work with liberal minded non-atheists in common cause, for they have a responsibility of restructuring the unjust and exploitive cultural, moral, social, political institutions and ideas and values, at local, national, and international levels. Mrs. Lavanam has an international following, is an honorary associate of the New Zealand Association of Rationalists and Humanists, and has traveled around the world several times.

(See entry for G. Vijayam and for World Atheist Conference. For a 1995 interview in La Jolla, California, in which among other things he tells why he thinks Christians hate theists, see *Secular Nation*, Summer 1995.) {CA; E; FUK; *New Humanist*, February, 1996}.

**Narisetti, Innaiah** (1937 - )

Innaiah, as he is generally known in Hyderabad, did his doctoral work researching the subject of thesis and anti-thesis by the media. His degree was delayed because his university ineptly ruled that, despite his having passed the thesis in writing, he had to receive a unanimity of examiners' votes in order to pass his oral exams. Eventually, the nation's high court ruled that the university had been in error for demanding the examining committee's unanimity of favorable votes. Meanwhile, his thesis was examine din detail by three committees over a ten-year period, from 1969 to 1979.

In 1992 and 1994 he addressed the American Humanist Association conference in Washington, D.C., and in 1994 that group's conference in Detroit. From 1992 to 1994 he was President of the Andhra Pradesh Rationalists Association, and in 1995 he became an executive member of the Indian Radical Humanist Association. In 1996 he was elected Vice President of the Rationalist Association of India. A former lecturer in philosophy at Osmania University, he is a journalist and author.

Narisetti has written about Agehananda Bharati's *Ochre Robe*, which he translated into Telugu, describing the book's being banned in India. The work had recorded Bharati's memoirs about editing Vivekananda's eight volumes, finding nonsense in Vivekananda's views and mischievously pleading that inasmuch as the views had been allegedly expressed by a divine person nothing should be deleted or edited. The swamis in the Ashram detected the mischief and denied Bharati's plea, also asking him to quit. Later he wrote further negative views

about Vivekananda, who at the time was considered an influential nationalist and a modern spiritualist whose Yoga system was touted by many. Ramakrishna Ashram put pressure on the Indian government, and the book was banned in 1967. Later Bharati added a few pages, the work was published in the United States, and Narisetti translated it into Telugu as well as had it serialized in the daily *Andhra Prabha.*

In addition to being author of many books in Telugu, Narisetti has written *Inside Andhra Pradesh* (1980); *The Philosophical Consequences of Modern Science* (1982); *The Birth and Death of Political Parties in India* (1982); *Politics for Power-Study of Contemporary Andhra Pradesh Politics* (1982); *Between Charisma and Corruption* (1991); and *M.N. Roy, Evelyn, Ellen: A Bibliography* (1996). For the *Encyclopedia of Unbelief,* he wrote "Unbelief in India."

Narisetti has written for Delhi's *Radical Humanist* and Hyderabad's *Indian Rationalist* as well as translated many works from English to Telugu, including M.N. Roy's *Reason, Romanticism, and Revolution.* He signed Humanist Manifesto 2000.

His wife, Komala, is a retired assistant professor of English at Dr. Ambedkar Open University in Hyderabad. His dauthter is a Washington, D.C., psychiatrist, and his son is a business writer for *The Wall Street Journal.* Dr. Narisetti's e-mail:<hu92@aol.com.> His address: A-60, Journalists Colony, Jubilee Hills, Hyderabad 500 033, Andhra Pradesh, India.

(See entry for Agehananda Bharati.) {WAS, numerous conversations.}

**Narla, V.R.** (1908 – 1985)

Popular known as Narla Venkateswararo, Narla edited two Telugu daily newspapers for thirty years, producing voluminous iconoclastic writings in Telugu. Influenced by M.N. Roy and humanistic thought, he became an ardent skeptic who lectured in several Indian universities. "The Poverty of Intellectualism in India" was one lecture given in Mysore, in which he explained how India had rejected the open mind of an ancient seer, Uddalaka. The seer felt that India had failed to accept the path of Henry Louis Vivian Derozio (1809-1831), instead following the path of Gandhi and his "inner voice." According to Narla, Vedanta Helped kill India's vitality, denying reason as the way to discover truths.

Narla also lectured on "East and West: Myth of Dichotomy" and "The Truth about the Gita." The Gita, he complained, encourages and justifies violent killings of kith and kin and proudly declares that the four-caste system (called Varna) is a noble creation. Gita, said Narla, has been tragic for India, and he appealed to contemporary Indians to discard Gita along with its rebirth and Karma concepts. The caste system, he complained, even included birds and animals. Instead, he spoke up for a humanism and rationalism that emphasized human values in all walks of life. His aphoristic sayings are found in *Gods, Goblins, and Men.*

Narla had been a member of Rajya Sabha, the central legislative body in India, from 1958 to 1970. Upon his death, his library of thousands of books in English and Telugu was donated to the Ambedkar Open University in Hyderabad. {I. Narisetti to WAS, 13 July, 1999}

**Rao, Avula Sambasiva** [Chief Justice] (20th Century)

Mr. Justice (retired) Rao has been chief justice of the Andhra Pradesh High Court in India, the vice chancellor of Andhra University, and a former chairperson of the Indian Radical Humanist Association. He has been a vocal critic of India's religious organizations and their influence in detracting from the democratic goals of secularism and rationalism.

**Ramamurthi, M.V.** (Died 1998)

In Hyderabad, Ramamurthi was editor of the monthly Vikasam in Telugu from 1975 until his death. Also, he published widely in English and Telugu on humanism, rationalism, and secularism. He was a lawyer, one of India's early radical humanists who worked along with M.N. Roy, and one of his country's leading radical humanists. Ramamurthy was a president of the Indian Radical Humanist Association, and he was chairperson of the Indian Rationalist Association. (See entry for his wife, Malladi Subbamma.) {FUK}

**Rao, Kotapati Murahari** (20th Century)
Rao, a rationalist, is President of the Academy of Rural Development and Research in Hyderabad, India.

**Rao, P.V.S.** (20th Century)
Rao, the recipient in 1987 of the Padma Shri in India, is a rationalist. Dr. Rao is senior professor and head of the computer systems and communications group at the Tata Institute of Fundamental Research in Bombay.

**Rao, K. Ranganatha** (20th Century)
Rao, a retired additional director of medical science, Government of Andhra Pradesh in India, teaches biochemistry. Dr. Rao is a rationalist.

**Suryanarayana, A.** (20th Century)
In 1971, Suryanarayana and Jyothi Sankar founded for the Indian Rationalist a monthly, Free Thought. His wife, Ms. Vasudhara, has also been an active member of the Indian rationalist movement. {FUK}

**Subbamma, Malladi** (20th Century
Subbamma [original name in Telugu: Mahila Abhyudaya Samstha], who wrote Women and Social Reforms (1994), is editor of Stree Swetchcha in Hyderabad, India and head of the Institute for the Advancement of Women. She is the wife of M.V. Ramamurthy, and both are active in the Indian Rationalist Association.

Subbamma is one of the few humanist-feminist activists in India, working in many developmental activities for the empowerment of women. Specially, she is concerned about the following subjects:

- the anti-women agenda which is apparent in Muslim countries, as exemplified by an Afghani Mujahideen's statement that it is time to send women "back to the bag".
- sati, a custom in which childless widows allow themselves to be burned along with their dead husbands because of tremendous social pressure and the veneration shown toward a person who commits sati. In the period 1815-1825, at least 8,142 widows burned themselves. The practice was abolished by the English government at the instance of Raja Ram Mohan Roy.
- Kanyasulkam, a custom designed to enable the parents to sell away in marriage their daughters to the person offering the highest amount of money, whatever his age, the result of which was an increase of widows.
- Dowry, a universally practiced system by which the prospective groom is willing to marry only that girl whose parents pay the highest amount in dowry and also tender valuable gifts. The default in paying a dowry either in full or in part has often resulted in what is called dowry deaths or bridge burnings. In 1985, at least 989 were reported. In 1987, the figure increased to 1,793.

*(See entry for G. Vijayam).*

**Venkateswarareddi, Annapareddy** (1933th Century)
Venkateswarareddi is editor in India of a freethought journal, Misimi.

**Vijayam, G.** (20th Century)
Dr. Vijayam is executive director of the Atheist Centre in Vijayawada, India. Article 51A(h) of India's constitution states that it is the fundamental duty of every citizen "to promote scientific temper, spirit of enquiry, reform and humanism. "The Indian humanism is based on compassion, fellow-feeling, and on rendering timely help to the needy. For example, Indumati Parikh's "Stree Hitakarini" works in the slums of Bombay. Malladi Subbamma renders assistance to women in distress. Hemalata Lavanam works among the jogins. V. M. Tarkunde strives for civil liberties. Dr. Samaram leads crusade for sex education and for dispelling superstitions. India's humanist pioneers were Periyar, E.V. Ramaswamy, M.N. Roy, Gora, and A.T. Kovoor. In The Atheist (India, August 1991), Vijayam wrote an article, "Charles Bradlaugh: Ardent Champion of Atheism and Secularism." Vijayam was a participant in the 1996 Humanist World Congress held in Mexico City.

**Venkatadri, Ravipudi** (20th Century)
In India, Venkatadri edits Hetuvadi. He signed Humanist Manifesto 2000.

**Ravindranath, Alapati** (Died 1996 Feb. 11)
Ravindranath, a rationalist, is editor of Misimi in Hyderabad, India.

# కవిత్వము - ఊహ

- డా. యు. ఏ. నరసింహమూర్తి

''ఊహ్యతే అనే నేత్యూహః'' అని లింగాభట్టీయము చెప్తుంది. ఊహ- అపోహ అనే రెండు పదాలున్నాయి. ఒక విషయానికి సంబంధించిన మంచి చెడ్డల నన్నింటిని బాగా పరిశీలించడాన్ని ఊహాపోహము అంటారు. భవిష్య ద్జ్ఞాన శీలమైన ప్రజ్ఞ కలవారికి ఊహాపోహ సామర్థ్య ముంటుంది.

ఊహాపోహా మతిశ్చైవ స్మృతిర్మేధా తథైవచ।

శిష్య నిష్పాదనం చైవ షడాచార్య గుణాఃస్మృతాః ॥ అని నాట్యశాస్త్రం చెప్తుంది. ఇక్కడ ''ఊహము = కవి చెప్పని దానిని కల్పించుకొనుట'' ''అపోహము = చెప్పకపోయినను అనుసరించుట'' అనే అర్థాలు కనిపిస్తున్నాయి. (నాట్య శాస్త్రము : అను : పోణంగి శ్రీరామ అప్పారావు, పు 743)

''సందేహాద్యనన్తరం జాయమాన ఊహో వితర్కః'' అని రసగంగాధరం వివరిస్తోంది. ''ఊహో వితర్కః సందేహే'' అన్న అలంకారచూడామణి, ''సందేహ విమర్శ ప్రతిపత్త్యాదిభ్యః సంభావనా ప్రత్యయో వితర్కః'' అన్న కావ్య ప్రకాశము ఈ మతాన్నే అనుసరిస్తూన్నాయి. అనుమానం కలిగిన తరువాత దానిని గూర్చి కొనసాగే విమర్శతో కూడిన ఊహను వితర్క మంటారని పై వాక్యాలు చెప్తున్నాయి.

ఆవశ్యకతానుసారముగ లింగవచన ప్రకృత్యాదులను మార్చడం ''ఊహ'' అని వాక్యపదీయం (2-78) చెప్తుంది. ''తతఃప్రవిశతి దశరథః రామలక్ష్మణౌచ'' అనే వాక్యంలో ''రామలక్ష్మణౌ'' అను దానితో అన్వయించునపుడు ''పవిశతః'' అని మార్చుకోవాలి. ఈ మార్పును ''ఊహము'' అంటారు. అలాగే ''ఊహ్యము'' అనే దానికి సముదాయము నుండి వేరుచేయదగినది అనే అర్థాన్ని వాక్యపదీయం (14-78) చూపిస్తూంది. అలాగే ''అపోహ'' అంటే తొలగించుట అనే అర్థం కనిపిస్తుంది. ''భేదాపోహ'' అంటే భేదాన్ని తొలగించడమని అర్థం. పరికల్పము అంటే ఊహ, వికల్పము, ఊహాగమ్యమైన రూపము అనే అర్థాలను వాక్యపదీయ వాఖ్యాతలు చూపించేరు.

''ఊహ వితర్కః సద్వేధా నిర్ణయా నిర్ణయావధిః''. అని చమత్కార చంద్రిక (7-32) ఔను కాదు అనే నిర్ణయం చేయడం హద్దుగా గల ఊహ వితర్కమని వివరించింది. ''జాత్యాద్యపోహ వృత్తిఃక్వ'' ''తదపోహేన తథాసిద్ధా' అన్న భామహ వాక్యాలలో (5-7,8) అపోహ అనే మాట నిరాకరణము, నిషేధము అనే అర్థంలో కనిపిస్తుంది. అన్యాపోహము (6-16) అంటే అన్య పదార్థ నిషేధమని అర్థము. ఊహ బుద్ధికి సంబంధించిన అంశంగా కనిపిస్తుంది. ఊహను ఆంగ్లంలోని **IDEA** తో సమానంగా గుర్తించవచ్చును.

**"Idea : a philosophical term denoting 'sense', 'meaning', 'essence' and closely connected with the catagories of thinking and being**'' అని **Dictionary of philosophy (I. Frolov)**. చెప్తూంది. ''ఊహించి తెలియరాకుండ సూరవరాజు భువి కళాపూర్ణోదయంబు రచించె'', ''ఊహ తెలియంగల లేఖక పాఠకోత్తముల్'', ''ఊహయొనర్పరో అతిశయోక్తుల కల్పన యందు నిట్టి యవ్యాహతి చెల్లు నంచునో'' మొదలైన ప్రయోగాలు ''ఊహ''కు పై అర్థాన్ని సమర్థిస్తున్నాయి.

ఈ ఊహ ఎలా కలుగుతుంది? అన్న విచారం కూడా కొనసాగింది.

''అరయగ నూహాశక్తి తన యంతట తాను ఘటిల్లునో పురా

భరిత మనంత సంస్కృతి శుభంబునఁ జేకుఱుఁ గాక యట్లుచే

కుజీన శుభంబు తోడ నొనఁగూడిన పూర్వపు పున్నె మాదుకో
స్ఫురణ ఘటిల్లు భావన విశుద్ధము త్వద్గత భావ మాత్మభూ!''

(రా.క. బాం. అవ. 4-25)

అన్న విశ్వనాథవారి మార్గమొకటి ఉన్నది. ఇది ఆస్తికుల మార్గము. హేతువాదులు ఇందుకు భిన్నమైన మార్గాన్ని అన్వేషిస్తున్నారు. కాని కార్యకారణ జ్ఞానంతో ఈ ఊహ ప్రాదుర్భవించే విధానం ఇంకా నిరూపణ కాలేదు. శాస్త్రవేత్తలింకా ఈ విషయాన్ని చర్చిస్తున్నారు.

"In addition to memory in this life, we also have the concept of VASANAS (impressions unconsciously left on the mind by actions in past lives, which hence determine feelings of what is pain or pleasure) that give a person the ability or inclinatiojn to do something, while his sibiling may have no such inclination ..... can you explain this in a scientific way?" అన్న డా. టి.కె.వి. దేశికాచారి ప్రశ్నకు "until a few years ago. this idea was pooh-poohed by western scientists, although in our culture we knew that it was intutively tree. We know that genes not only determine the shape of the nose, the colour of the eyes and hair, but also determine many other aspects of our existence, which you have referred to as VASANAS .... Gene is JANANAM (birth). It is given to us by a series of forefathers. The dice falls in a particular way for one child and in another way for another child. This is scientific. We say that it is due to PURVA KARMA (actions in the past life). Even this may be proved true in another one hundred years" అని ప్రఖ్యాత వైద్యుడు డా. బి. రామమూర్తిగారు సమాధానం చెప్పేరు. (The Hindu, Sunday Magazine, ఫిబ్రవరి 20, 2000) ఆసక్తికరమైన ఈచర్చ విశ్వనాథవారి మార్గాన్ని విశదం చేస్తోంది.

విశ్వనాథవారు ఊహకు - భావనకు మధ్య స్ఫురణ అనే మరో మజిలీ పెట్టేరు. వారి తలపు ననుసరించి అలౌకికములైన ఊహలు జీవిలో ముందే సిద్ధంగా ఉంటాయి. దానికి పూర్వజన్మ సంస్కారం కారణం. ఆ సంస్కారానికి పుణ్యఫలం కూడా తోడైతే భావన స్ఫురిస్తుంది. అప్పుడు పురుషుడు కూడా సృష్టికర్త కాగలడు. సృజన మస్తిష్కానికి మనసుకు మధ్య నడచే క్రియాకలాపము. ఈ రెండింటిని అనుసంధించేది స్ఫూర్తి అని విశ్వనాథవారి మతము. ''దృశ్య-శబ్ద ప్రతిమలతో ఇతర జ్ఞానేంద్రియానుభవాలతో ఉద్బుద్ధమయ్యే లలితకళలు బాహ్య ప్రపంచానికి చెందినవే. వీటిని సున్నితంగా ఒడిసిపట్టుకోలేని వాడెవడూ కవిగాని, గాయకుడుగాని కాలేడు. ఈ కళలలో ఉన్నతిని సాధించలేడు. కాని ఉన్నత శ్రేణి కళాకారణికి వీటికంటె ఎక్కువగా శక్తివంతమైన, ఆంతరిక చైతన్యం, ఒక అనుభూతి ఉండాలి. అది ఉన్నప్పుడు, మనోగర్భంలో ఆకారం లేకుండా నిద్రించే ఆవేశాన్ని క్రమ వికాసంతో స్పష్టమైన సజీవమైన తలపుగా రూపొందించగలడు'' - అన్న కోలరెడ్డి ప్రకటన కూడా పైపాఠాన్నే ప్రవచిస్తుంది. రాముడికి చంద్రుణ్ణి అద్దంలో చూపించినట్లు చైతన్య పురోగాములైన ప్రాణశక్తులు వివిధ దశలలో వివిధ చర్యలతో ప్రకృతిని మనోముకురంలో ప్రచురిస్తాయి. మానవ మేధ ప్రజ్ఞా కిరణాలను ప్రకృతి దృశ్యాల మీద విరజిమ్మడంతో ఒక సమగ్ర వికాస పూర్వకమైన బౌద్ధిక చర్య రూపొందుతుంది. ''మంచు బిందువులతో తడిసిన కిటికీ అద్దంలోంచి కనబడే మసక చంద్రుడిలా ప్రకృతి నా ఆలోచనలో కనిపిస్తుంది. అంతకు ముందే నాలో శాశ్వతంగా నిక్షిప్తమైన ప్రతీకాత్మకమైన భాష కోసం నేను ప్రకృతిలో వెతుకుతాను. ప్రతి కొత్త ఆకృతి నా ఆంతరిక ప్రకృతిలో విస్మృతమైన లేదా గుప్తమైన సత్యం నుండి బద్ధకంగా ఒళ్లు విరుచుకుని లేస్తూన్నట్లుగా ఒక అస్పష్ట అనుభూతి నాకు కలుగుతూంది'' అంటాడు కోలరెడ్డి.

''ఏయూహ విభవంబు నన్ను నీదృక్కవీంద్రుఁగాఁ జేసె
ఆయూహ లక్షణంబింత నిలువక యభవ! చంచలత
పాయని మనసుతో నీ పయిన్ నిలంబడ్డట్టి మనసు
చాయకుఁ దేదు భీమేశలింగ! ద్రాక్షారామ సంగ!''

ఊహ కవిత్వానికి మూలం. కాని ఊహే కవిత్వంకాదు. ఊహలు అందరిలోనూ పొటమరించవు. పొటమరించినా అందరిలోనూ పుష్కలంగా ఉండవు. విశ్వనాథ వంటి కవిలో ఊహావైభవం ఉంటుంది. అంటే ఊహ పుష్కలంగా ఉంటుంది. ''ఊహ కవధిలేని మనసు'' గల కవులు కొందరే ఉంటారు. కాని మనోలక్షణమైన చాంచల్యం ఊహలకు సైతం వర్తిస్తుంది. చాంచల్యం లేనిది భావన. ఊహ భావనలో స్థిరంగా పర్యవసించే పర్యంతం కవితాసిద్ధి జరగదు. ప్రాథమికమైనది ఊహ. పరిణతమైనది భావన. దీనినే వర్డ్స్వర్తు **primary imagination (a basic and universal power of knowing) secondary imagination (a special power of artistic knowing - yet not in principle different from the first)** అన్నాడు. ఈ విషయాన్నే విశ్వనాథ ఆధ్యాత్మిక మార్గంలో చెప్పేరు.

''ఆవా పోద్ధరణే తావ ద్యావద్దోలాయతే మనః
పదానాం స్థాపితే స్థైర్యే హన్త సిద్ధా సరస్వతీ'' (కా.మీ. 5.19)

కవిత్వానికి అక్షరాకృతి కల్పించేటప్పుడు ఈ పదమా, ఆ పదమా, అని కవి మనస్సు ఊగులాడు తుంది. దీనిని ఆవాపము - ఉద్ధరణము అంటారు. నిపుణుడైన కవికి ఈ దశ క్షణికంగా ఉంటుంది. పదాలకు ఒకసారి స్థైర్యం లభిస్తే కవిత్వం సిద్ధించినట్లే అంటాడు రాజశేఖరుడు. ఊహ భావనగా మారే దశ కూడా ఇలాంటిదే. మహాకవుల మార్గంలో ఈ ఆవాపోద్ధారముల తటిత్ప్రభను మనం గుర్తించలేము. ఆ వడపోతే అజ్ఞాత దశలోనే జరిగిపోతుంది. కవి యశఃకాంక్షులైన వారెందరో ఈ దశలో విపరీతావస్థలను పొందడం జరుగుతుంది. సరస్వతీ సిద్ధుల విషయంలో అజ్ఞాతదశలో కొనసాగే ఈ తటిద్రుచిని మనం గుర్తించడం కష్టం కావడం వలన ఊహ - భావన సమాన దశలని, సమానార్థకాలని భ్రమపడడం జరుగుతుంది. ఈ శబ్దాలను సమానార్థకాలుగా వాడిన వారున్నారు. ''భావనము = ఊహ'' - చూ.సూ.రా. నిఘంటువు.

''నాయూహయుఁ బ్రయాగవోలెఁ బొలుచు జానకిరామ! యెపుడు
నీ యూహ కలిమి గంగయుగ యమునగా నినుపైని కోర్కి
నాయీ సుకవితా సరస్వతియును నంతర్వాహిని యుగ
నీయేమి తలచుటో భద్రగిరి పుణ్యనిలయ! శ్రీరామ!

విశ్వనాథ ఊహ ఇక్కడ త్రివేణీ సంగమంగా నిరూపించబడింది. గంగ జీవనది. అదొక నిరంతర ప్రవాహము. కవి ఊహలు కూడా అలాంటివే. ఊహలు ఇంకితే కవికి కరచరణాలాడవు. ఆ ఊహలకు ఒక లక్ష్యం కావాలి. అది భగవంతునిపై కోర్కె అన్నాడాయన. దానినే భావన అంటారు. అటు ఊహ - ఇటు భావన ఉంటే చాలదు. స్ఫూర్తి ఉండాలి. అదే సుకవితా సరస్వతిగా విశ్వనాథ మాటల్లో అభివ్యక్త మయింది. ఊహ - స్ఫూర్తి - భావన ఇది కవితా సాక్షాత్కార క్రమంగా భావించవలసి ఉంటుంది. దీనినే విశ్వనాథ త్రివేణీసంగము మన్నారు. కవిలోని సృజనాత్మక ప్రతిభను ప్రఖ్య అంటారు. కవితా శిల్పాన్ని ఉపాఖ్య అంటారు. అవి రెండూ ఊహకు తరువాతి దశలు. ప్రఖ్య భావనా దశలోను, ఉపాఖ్య స్ఫురణ దశలోను తమ వ్యాపారాలను నిర్వహిస్తాయి.

# 'మూర్ఖత్వమే మానవజాతి వినాశానికి కారణం'

## (1937వ సం॥ నోబెల్ సాహిత్య బహుమతి పురస్కారోపన్యాసము)

మూలం: రోజర్ మార్టిన్‌డుగార్డు                                   అనువాదం: కె. కృష్ణమూర్తి

''ప్రసిద్ధి చెందినటువంటి ఇంతమంది మేధావుల సమక్షంలో ప్రోత్సాహకరమైన మాటలతో నన్నుగూర్చి ఎంతో విశేషంగా మాట్లాడటం చూసి మరెంతో ఆనందంతో నన్ను నేను ఉన్నతంగా, కిరీటం వరించిన రాజకుమారుడిలా ఉప్పొంగి భావావేశంతో కదిలిపోతున్నాను. చీకట్లో బతికే ఒక గుడ్లగూబ అకస్మాత్తుగా తన గూటి నుండి బయటకొచ్చి ప్రకాశవంతమైన వెలుతురును ఒక్కసారి చూస్తే అది పొందే ఆనందం ఎట్లా ఉంటుందో అట్లాంటి ఆనందానుభూతిని నేడు నేను పొందుతున్నాను.

మొదట నాదేశం గురించే నేను నిరంతరం ఆలోచిస్తాను. స్వీడిష్ అకాడమివారు నిండు మనసుతో ఈ విధంగా నన్ను సత్కరించటం నాకెంతో గర్వంగా ఉంది. ఇంతవరకు ఇటువంటి అనుభూతిని నేను పొందలేదు. మాటలకందని ఆనందంతో దాదాపు ఉక్కిరిబిక్కిరికి లోనవుతున్నాను. ఈ అనుభూతిని ఎట్లా చెప్పాలో, మరెట్లా వివరించాలో తెలియటం లేదు.

ఈ సంవత్సరానికిగాను ఒక ఫ్రెంచి రచయితను నోబుల్‌పురస్కారానికి ఎన్నుకోవటం ఆనందంగా ఉంది. ఈ బహుమతితో మా ఫ్రెంచి సాహిత్య కీర్తి ప్రతిష్టలకు గొప్ప గుర్తింపును గౌరవాన్ని కల్గించిన స్వీడిష్ అకాడమి వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. నాకు తెలిసినంత వరకు ఫ్రెంచి సాహిత్య క్షేత్రంలో సృజనాత్మకతకు, అద్భుత ఆలోచనలకు మరో పేరుగా ఉన్న కవులెందరో ఉన్నారు. వారిని ముందుగా ఎన్నుకోవలసి ఉండినది. వారందరికి బదులుగా నన్ను ఎందుకు ఈ ప్రతిష్టాత్మక బహుమతికి ఎన్నుకున్నారో తెలియదు.

మానవ శక్తి ఎప్పుడు స్తబ్దంగా ఉండదని, నిస్సారంగా మిగిలిపోదని నా నమ్మకం. ఈ నమ్మకమే నన్ను నెమ్మదిగా కదిలించి అధిక సంతోషంతో ముందుకు నడిపించింది. స్వీడిష్ అకాడమి వారు ఏమాత్రం బోధనలు చేయని నా నవలకు ఇంత అత్యున్నత పురస్కారం ఎట్లా ఇచ్చారని దూరం వెళ్ళి ఆలోచించాను. ప్రతివ్యక్తి తనను తాను సమర్థించుకోవటం తన పట్ల తనకు నమ్మకం ఉండటం సహజం కాని ఇట్లాంటి లక్షణాలను మరి కొందరు ప్రశ్నిస్తారు. అనుమానిస్తారు. సందేహాలు కూఢా వ్యక్తం చేస్తారు. స్వేచ్ఛాయుతమైన వ్యక్తులు ఇట్లాంటి వాటిని వారికున్న అత్యదికమైన ఆకర్షణ ద్వార సులభంగా తప్పించుకుంటారు. ఇట్లాంటి వారే తమ వ్యక్తిత్వం కాపాడుకుంటూ ఒక క్రమపద్ధతిలో అభివృద్ధి చెందుతుంటారు. స్వతంత్ర భావాలు నిర్మలమైన ఆలోచనలే ఇందుకు కారణం.

నేను అనుకుంటాను నే నమ్మిన సిద్ధాంతానికి ఈ పురస్కారం లభించి ఉంటుంది. సిద్ధాంతం అన్నది చాలా పెద్ద మాట ఇది వివిధ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని మనిషి అభిప్రాయాలను ఒక పద్ధతిలో మన ముందు ఉంచే అంశం. సిద్ధాంతాలను నేను నమ్ముతాను. సరియైన రీతిలో వాటిని అంగీకరిస్తాను. నాకు నేను నిర్మించుకున్న సిద్ధాంతాలను నా పరిధిలోని కొన్ని మార్గదర్శిక సూత్రాలకు అనుగుణంగా నిత్యనిష్టతో ఆచరించాను.

నేను చిన్న తనంలో ఆంగ్ల రచయిత థామస్ హార్డి నవలలను చదివి అతని స్వభావానికి పాటించిన గొప్ప విలువలకు ప్రభావితుడనైనాను. ''నిజమైన జీవితం యొక్క విలువ అందమైన దాంట్లో అంతగా ఉండదు, విషాదంలోంచే అంతా కనపడుతుంది'' అంటాడీయన. ఈ నవల నన్ను ఎంతో ఆకర్షించి మనసులో మిగిలినటువంటిది. సాహిత్యానికి నన్ను దగ్గర చేర్చి దానిపట్ల అభిరుచిని కలిగించింది. అప్పుడే అనుకున్నాను నవల ముఖ్య ఉద్దేశం జీవితంలో జరిగే విషాద సంఘటనలకు మాట కావాలని. దానికి ఈ రోజు మరో విషయం జతచేసి చెప్తున్నాను, ఒక వైయక్తిక విషాద సంఘటనల జీవితం ఆ వ్యక్తి బతికిన కాలంలోనే పూర్తికావాలి అప్పుడే పరిపూర్ణత సిద్ధిస్తుంది.

ఈ సందర్భంలో టాల్‌స్టాయి చెప్పిన కొన్ని శాశ్వత సత్యాలను చెప్పకుండా ఉండలేను. ఆయన పుస్తకాలు నా అభివృద్ధికి ఎంతో దోహదం చేశాయి. అసమానమైన ఆయన జ్ఞానం ప్రతి ఒక్కరి వ్యక్తిగత జీవితాలకు నిలువుటద్దం. నవల బ్రతకాలన్నా, రచయిత బ్రతకాలన్నా ఎంత చెప్పారు అన్నది కాకుండా ఏం చెప్పారు అన్నది ముఖ్యం. అంతే కాకుండా రచయితకు తప్పనిసరిగా జీవిత రహస్యంతో పాటు విశ్వంలోని విషయాలను బహిర్గతం చేయగల భవిష్యత్ దృష్టి, గాఢమైన ఆవేశం ఉండాలి. ఈ విషయంలో టాల్‌స్టాయి గొప్ప ప్రతిభగల వ్యక్తి. అతని ప్రతి సృష్టిలోను దాదాపు తత్వ విచారంతో వెంటాడిన నైతిక విలువలుంటాయి. ప్రతి అనుభవం బద్రపరిచి మనకందిస్తున్నట్లు ఉంటాయి. ఈ సందర్భంగా ఆయన జ్ఞాపకాలు నెమరేసుకోవటం నా అదృష్టంగా భావిస్తాను. స్వీడిష్ అకాడమి వారు పరోక్షంగా ఆయనపట్ల గౌరవాన్ని చూపి ఆ మేధావికి ఈ విధంగా నివాళులు అర్పించి ఉంటారు.

నా ప్రసంగం కొన్ని యదార్థ సంఘటనల ద్వారా ముగించాలనుకుంటున్నాను. కొన్ని విషాద సంఘటనలు గుర్తుచేసి ఆనందకరమైన ఈ సమయాన్ని భగ్నం చేస్తున్నందుకు ఎంతో విచారిస్తున్నాను. ఏది ఏమైనా స్వీడిష్ అకాడమివారు ప్రత్యేక ప్రయోజనం లేనిది ఈ ఫ్రెంచి నవల ''లెవిట్'' 1914 (సమ్మర్ 1914) రచయితను ఎన్నుకొని ఉండరు.

'సమ్మర్ 1914' అనేది నా చివరి నవల. దాని విలువను నిర్ణయించేది నేనుకాదు. కాని ఎందుకోసం దానిని నేను రచించానో నాకు తెలుసు. యూరప్ పూర్వ వైభవం పునరుద్ధరణకు నేను ఈ మూడు సంపుటాల పుస్తకంలో ప్రయత్నించాను. 1914 నాటి పరిస్థితులను, ప్రభుత్వం యొక్క విచక్షణా రహిత పరిపాలన, పాలకుల బలహీనతలను చూపించటానికి ప్రయత్నించాను. ముఖ్యంగా వారి మూర్ఖత్వం వల్ల జరిగిన పరిణామాలను తమ ముందు ఏం జరుగుతుందో తెలుసుకోలేని అశ్రద్ధను వివరించాను. తొమ్మిది మిలియన్‌ల మంది ఎట్లా జల ప్రళయానికి బలైపోయారో, పది మిలియన్‌ల మంది ఘోరంగా ఎలా చితికి పోయారో తెలియజేయటం జరిగింది.

ప్రపంచంలోని అత్యున్నతమైన నోబుల్ బహుమతి సాహిత్య న్యాయ నిర్ణయ మండలివారు నాపుస్తకానికి గొప్ప గౌరవపదమైన పేరును సమకూర్చటం వెనుక పుస్తకాలు అచ్చు వేయబడి వ్యాప్తిలోకి రావటం కన్నా ముఖ్యంగా నేను యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా నిలిచి పోరాడినందుకు, వినాశకర శక్తులను ధైర్యంగా ఎదుర్కొన్నందుకు ఈ పురస్కారం లభించి ఉండొచ్చు.

పశ్చిమ దేశ వాసిని కావటంచేత ఆయుధాల శబ్దాల నుండి, యుద్ధ వాతావరణం నుండి నేను, నా ఆలోచనలు దూరంగా ఉండలేక పోయాయి. ఈ రోజు 10th డిశంబరు ఆల్‌ఫ్రెడ్ నోబుల్ ఈ లోకం నుండి పరలోకానికి చేరినరోజు. మనందరం ఇక్కడ ఒక్కటిగా ఉండి ప్రపంచం మొత్తం తనదిగా భావించి ప్రజలంతా సోదర భావంతో ఉండాలని పదే పదే చెప్పిన వ్యక్తిని స్మరిస్తున్నాం. ఈ సందర్భంలో నా పుస్తకాలలో దాగిన అంతరాత్మను ఇక్కడ బహిర్గతం చేయటం సమంజసమే అనుకుంటాను. ఈ రోజుల్లో మనం ఎలాంటి సందిగ్ధంలో జీవిస్తున్నామో, ఎంత రక్తం ఏరులై ప్రవహిస్తుందో, లోకం ఎంత దుఃఖపూరిత వాతావరణంలో ఉందో, మూఢ భక్తితో లోకం ఎంత కుతకుతలాడుతుందో చూస్తుంటే మనం మళ్ళీ తిరిగి గతంలోకి వెళుతున్నామేమో అనిపిస్తుంది. అసమానమైన ఈ మరణ మృదంగంలో మానవత్వం ఎట్లా వణికిపోతుందో, ప్రచ్ఛన్న యుద్ధభయంతో నిండిన ఈ పరిస్థితి నా మనసులో ఎంత ఆందోళనో మీకు ఇప్పటికే తెలిసి ఉంటుంది. నా ''సమ్మర్ 1914'' పుస్తకం మీరు చదవటం చర్చించుకోవటం జరగవచ్చు, అప్పుడు తప్పనిసరిగా గతమంతా పునఃస్మరణకు రావచ్చు. గతం మరిచి పోయిన వారికి వర్తమానంలో బ్రతుకుతున్న యువతకు తప్పనిసరిగా గతానుగతమైన అనుభవం వస్తుంది.''

రచయిత ఉపన్యాసాన్ని పురస్కరించుకొని ఉప్సల విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ ఎ. ఇ. లిండ్ ''మేధావులందరి సమక్షంలో రోజర్ మార్టిన్ డు గార్డును ఈ పురస్కారానికి ఎన్నుకోవటం, బహుమతి అందించటం చాలా సంతోషకరమైన విషయం.

మీరు సాహిత్యంలో చేసిన కృషి ద్వారా మాకు మీరిచ్చిన సందేశానికి కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాం. ముఖ్యంగా మీ అద్భుత సృష్టి అయినటువంటి 'లేస్‌థిల్ బల్ట్' రచనలోని మీ వాస్తవ దృష్టికి, లోతైన మీ పరిజ్ఞానానికి మానవ దృష్టికి మేమెంతో సంతోషిస్తున్నాం. మానవ మనస్తత్వ శాస్త్రంలో మీరు చేసిన కృషికీ ఫ్రెంచి సాహిత్యంలోని వాస్తవికవాద ధోరణికీ, ఎడతెగని మీ నగ్న సత్య విమర్శకు, సందేహంలేని న్యాయ సమ్మతమైన మార్గానికి మీరు చేసిన కృషి ఫ్రెంచి సాహిత్యం ఎప్పటికి ఋణపడి ఉంటుంది. మీ 'లేస్‌థిల్‌బల్ట్'లో చూయించిన కుటుంబంలోని యధార్థ సంఘటనల కూర్పు, యూరప్ వాసుల జీవన సరళిని, ప్రపంచ యుద్ధ వివాద ఛాయలను కన్నులకు కట్టినట్లుగా చిత్రీకరించటం చూసి మేము ఎంతో సంతృప్తి చెందాం. అందరికి అంగీకార యోగ్యమైన సత్యాన్ని ఆవిష్కరించినందుకు మా కృతజ్ఞతలను ప్రకటిస్తున్నాం. మీ సాహిత్య కృషి ప్రవాహంలా కొనసాగాలని ఆశిస్తున్నాం'.

**బహుమతి ప్రధానం**

1937వ సంవత్సరానికి గాను సాహిత్యంలో నోబెల్ బహుమతి అందుకున్న వ్యక్తి రోజర్ మార్టిన్ డు గార్డు. తన జీవితంలో ఎక్కువ భాగం నవలలు రాయటానికే అంకితం చేశాడు. అనేక విడి సంపుటాలతో కూడిన 'లేస్ థిల్‌బల్ట్' అనే పేరు మీద 1922 - 40 ప్రాంతంలో తను రచించిన నవలలన్నింటిని ఒక కూర్పుగా అచ్చువేసాడు. ఇది అతి సుదీర్ఘమైన వ్యాసంగాలతో కూడిన పెద్ద పుస్తకం. ఇది మొదటి ప్రపంచ యుద్ధానికి పది సంవత్సరాల ముందు ఫ్రాన్స్‌లో నెలకొన్న మానవ జీవన విధానం, వారి మేధస్సు - వ్యక్తిత్వం, వాళ్ళచుట్టూవున్న సమస్యలను గురించి క్లుప్తంగా చర్చించింది. అందువలన ఈ నవలను 'రోమన్ ఫ్లేవ్'' అనే పేరుతో ఫ్రాన్స్ దేశంలో ప్రచారం అయ్యింది.

ఈ పద ప్రయోగం వ్యాఖ్యాన పరం పరను తెలియజేస్తుంది. ఒకనది తన ప్రవాహంలో ఎట్లాగైతే అన్ని ప్రాంతాలను కలుపుకుంటు తన ప్రయాణం సాగిస్తుందో అట్లాగే ఈ నవల అన్ని కోణాలను స్పృశిస్తూ సాగుతుంది. ఇట్లాంటి నవల యొక్క ఆవశ్యకత అందులోని విషయ వివరణ మీద చిన్నా పెద్ద సంఘటనల సంకలనం మీద ఆధారపడి ఉంటుంది. విచక్షణతో కూడిన సమయస్ఫూర్తి తప్ప ఈ నవలకు ఒక నిర్దిష్టమైన ఆకారం అంటూ ఉండదు. నది తన ప్రవాహంతో గమ్యం వైపు దూసుకెళ్తుంది కొన్ని కొన్ని సార్లు ప్రళయాన్ని కూడ సృష్టిస్తుంది.

నేడు మనం నివసిస్తున్న కాలం ప్రశాంతమైనదే అనుకోవచ్చు. వేగవంతమైన అభివృద్ధిచేత మన జీవితం కుదురుగా నడుస్తుంది. విచిత్రమైన అంశం ఏమిటంటే నవలా ప్రక్రియ సాహిత్య ప్రక్రియలకు భిన్నంగా ప్రారంభమై చివరికి ప్రధాన సాహిత్య ప్రక్రియలతో ఒకటిగా ఎంతో వ్యాప్తిలోకి వచ్చింది. ఇప్పటికీ నవలలో వెర్రితలలు చేసిన కల్పనలు ఉన్నప్పటికీ ఎక్కువమటుకు నవలలు సాహిత్య విలువలను పాటిస్తూ వాటిని పోషిస్తూ మానవ మనస్తత్వాన్ని వ్యక్తీకరిస్తూ సాగుతున్నాయి. ఆ రోజుల్లోనే హృదయాన్ని కదిలించే వాస్తవ సంఘటనలను వ్యక్తం చేస్తూ సాగిన ఈ నవల ఎంతో ఉన్నతమైనది.

ఏ మాత్రం తీసిపోని నవలలంటు ఉంటే ఆ రోజుల్లో ఈ నవలే కావచ్చు. పాఠకుడికి విశాలమైన అవగాహనను కలిగిస్తూ అంతర్గతంగా మానవ జీవితంలోని విషాద సంఘటనల సంఘర్షణకు ఇది ప్రతీక. ఒక రకమైన వీరోచిత లక్షణాలను, ధైర్యంగా ముందుకు దూసుకుపోయే తత్త్వాన్ని, బాధలను సంతోషంగా ఎదుర్కొనే మనస్థైర్యాన్ని ఈ నవల అందిస్తుంది. పాఠకుడిలోని సౌందర్య గుణానికి సంతృప్తి కలిగించే అన్ని రకాల మేళవింపులున్న మానవ జీవితానికి అద్దం పట్టింది ఈ నవల.

ఈ నవలలో ఒకే కుటుంబానికి చెందిన మూడు ప్రధాన పాత్రలు కనిపిస్తాయి. ఒక తండ్రి, ఇద్దరు తనయుల కథ ఇది. తండ్రి తెరవెనుకుండే ఉదారమైన ప్రత్యేక పద్ధతుల చేత తీర్చిదిద్దిన పాత్ర. ఇద్దరు కొడుకులతో పాటు ఉన్నటువంటి మిగతా పాత్రలన్నీ కూడా ఎంతో నాటకీయంగా తీర్చిదిద్దబడ్డాయి. ఇందులోని అన్ని పాత్రలు మనముందు కదులుతూ మాట్లాడుతున్నట్లుంటాయి. ఇవేవి ఒక ప్రణాళికా బద్ధంగా తయారు చేసినవి కావు, కాని మనకు పూర్తి వివరణను విశ్లేషణను అందిస్తూ పోతాయి. పాఠకుడికి విషయం ఏంటో వెంబడే తెలిసిపోతుంది. మన జీవితాన్ని కూడా ఒకచోట స్పర్శిస్తున్నట్లుగా ఉంటుంది. విశాలమైన ఆలోచనలను మాటలకందని భావాన్ని సూక్ష్మ విశ్లేషణ ప్రతిపాత్ర కదలిక నుంచి తొలుకుతుంది. ఈ రచయిత మరి కాస్త ముందుకెళ్ళి ఆలోచనలు, భావాలు, ఇష్టాలు ఏవిధంగ మార్పు చెందుతాయో, ఒకటికి ఒకటి ఎట్లా బదిలీ అవుతాయో మాటలద్వారా, నటనల ద్వారా వ్యక్తం చేసాడు. మనిషి అలవాట్లు - బలహీనతలు ఒక్కొక్కసారి వ్యక్తిత్వాన్ని ఎట్లా నిస్సార పరుస్తాయో ఘనం చూడొచ్చు. మార్టిన్ వాస్తవికమైన దృక్పధంలో పాత్రలను నిర్వహించాడు. అసాధారణమైన రీతిని పాటించాడు. సౌందర్య దృష్టితో దానిని విశ్లేషించిన విధానం కూడ ఈ రచన ఉన్నతికి దోహదం చేసింది. ఇందులో సౌందర్య దృష్టి అంతర్ముఖంగా సాగుతుంది.

తనలోని ఆలోచనలకు తండ్రి పాత్రను నిర్వహించి తనకు తాను తక్కువ ప్రాముఖ్యాన్ని చాటుకున్నాడు. అతని వ్యక్తిత్వం నవల మొదట్లోనే స్పష్టంగా తెలపటం జరిగింది. వర్తమాన కాల

పరిస్థితులు ఏవి ప్రభావితం చేయని పాతకాలం మనిషి ఆయన. ఈయన అగ్రవర్గానికి చెందిన మధ్య తరగతి మనిషి. చర్చికి విశ్వాసపాత్రుడైన సేవకుడు. సమాజ శ్రేయస్సును ఆశిస్తూ అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి. తన తరువాత తరానికి అర్థంకాని క్లిష్టమైన వ్యక్తి. గతానికి వర్తమానానికి జరుగుతున్న సంఘర్షణకు తండ్రి కొడుకుల సంభాషణే ఇందుకు ప్రతీక. నవలలోని అనేక పాత్రల ద్వారా సమాజంలోని అన్ని విషయాలకు ప్రాధాన్యం కల్పించటం జరిగింది. వివిధ రకాల ఆలోచనలకు, గంభీరమైన పాత్ర చిత్రణకు ఈ నవల ఆధారం. ఎన్నో రకాల విషాద సంఘటనల చర్చా, కూర్పు ఈ నవల. ప్రతి పాత్ర సాఫీగా సాగుతున్నట్లు కనిపించినా అంతర్గతంగా ఎంతో మానసిక వ్యధకు గురౌతున్నట్లు పరోక్షంగా తెలుస్తుంది. ఇది కదులుతున్న సూక్ష్మ విషయ వివరణ. నూత్న విషయాలను బహిర్గతం చేయటమే తన లక్ష్యంగా భావించి అట్లాంటి వాటినే పరిగణలోకి తీసుకొని లోకానికి తెలియని మరో ఆలోచనను అందులో దాగిన రహస్యాలను చెప్పటమే లక్ష్యంగా సాగించి అట్లానే ప్రపంచానికి అందించాడు.

పెద్ద కుమారుడు, తండ్రికి మధ్య జరిగిన చర్చ ఎంతో ప్రాముఖ్యం ఉన్న అంశం. పెద్దవాడు అంటోని థెబ్బల్ పూర్తిగా వృత్తికి అంకితమైన డాక్టరు. తండ్రి ఉద్దేశాలకు, పాతకాలపు పద్ధతులకు, ఆయన పాటించే నైతిక సూత్రాలకు పూర్తి భిన్నమైన ఆలోచనలు గలవాడు. తన వృత్తికే అంకితమై అందులో జీవితాన్ని అభివృద్ధిని అన్వేషణను కొనసాగిస్తాడు. గంభీర స్వభావం గల ఈయనకు ఈయనే సాటి. ఇతరేతర విషయాలకు సమయం కేటాయించక భవిష్యత్తుమీదనే దృష్టి సారించి సాగిపోయే పాత్ర. మేధావుల మధ్య ఒక మంచి పేరును గౌరవాన్ని సంపాదించుకున్న వ్యక్తి. సంకుచితమైన ఆలోచనలకు, అహంకార యుక్తమైన ప్రవర్తనకు ఈయన సరిపడని వ్యక్తి. సంఘ సంస్కర్త లక్షణాలు వాళ్ళ ఆశయాలు ఈయనకు పట్టింపు కాదు.

అంటోని థెబ్బల్ తమ్ముడు జాక్స్ ఇతనికన్నా వయసులో చాలా చిన్నవాడు. పూర్తి విరుద్ధమైన ప్రవర్తన గలవాడు. తన దృష్టి ద్వారానే ప్రపంచాన్ని చూడటం, తన ఊహలతో ప్రపంచాన్ని నిర్మించుకోవడం ఈ పాత్ర ప్రధాన లక్ష్యం. తండ్రి భావాలకు కొంతవరకు సరిపడు పాత్ర. తన ఆలోచనలను మాత్రమే పరిగణలోకి తీసుకుని అట్లాగే జీవితం గడపాలనుకునే వ్యక్తి. ఈ కథ ప్రారంభానికి పధ్నాల్గు సంవత్సరాల కుర్రాడు. క్రిస్టియన్ బడిలో మత బోధకుల దగ్గర విద్యాభ్యాసం చేస్తుంటాడు. చదువుపట్ల ఏమాత్రం ఇష్టంలేని వ్యక్తి. తనకున్న తెలివి గొప్ప తెలివిగా గర్వపడుతుంటాడు. కౌమారదశలో ఉన్న ఇతని స్నేహితుల సాంగత్యంలో లైంగిక పరమైన తప్పిదాలకు గురికావటం తన జీవితంలో ఎంతో ఘోరమైనది. క్రమశిక్షణ లేకపోవటం చేత ఉపాధ్యాయులు చర్య తీసుకోవటం, నిరంతరం ఇతని ప్రవర్తన పై నిఘా వేసి ఉంచటం, అనవసరంగా ఇతని వ్యక్తిగత జీవితానికి ప్రతిబంధకాలుగా నిలవటం సహించలేక పోతాడు. అంతకు మించి అనేకసార్లు తండ్రి కోపానికి గురికావలసి వస్తుంది. వాటన్నింటిని సహించలేక తన మిత్రునితో కలిసి సుదూర ప్రాంతాలకు పారిపోవాలనుకుంటాడు. లోకం కఠినమైనదని తలిచి శతృత్వభావంతో జీవిస్తాడు. ఈ సర్వప్రపంచం అంతా వాస్తవ జీవితానికి దూరంగా ఉందని తలుస్తాడు. స్వేచ్ఛా పూరితమైన ప్రశాంతమైన జీవితం కొరకు స్నేహితుడితో కలిసి ఆఫ్రికా దేశానికి పారిపోతాడు. కాని 'మార్సెల్లి' పోలీసుల జాగ్రత్త వల్ల వీరి ప్రయాణం భగ్నం అవుతుంది. అటు నుంచి వచ్చిన తరువాత తండ్రి నీతిబోధనలు మొదలెడ్తాడు,

ఎన్నో హద్దులు గీస్తాడు. ఒంటరిగా బయటకు కూడా వెళ్ళనీయకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తాడు. ఇన్ని రకాలుగా తన స్వేచ్ఛను అణగద్రొక్కటం ద్వారా తనలోతాను ఎంతో మార్పుకు గురౌతాడు. రోజురోజుకు ధృఢంగా ఎదుగుతాడు. సమాజం పట్ల అసూయ భావంతో జీవిస్తాడు. నవలలో ఈ ఘట్టం అద్భుతంగా చిత్రీకరించటం జరిగింది. అన్నయ్య కల్పించుకొని తిరిగి విద్యాభ్యాసానికి పంపుతారు. మిగతా విద్యార్థుల అకుంటిత దీక్ష ముందు ఇతను వెలవెల పోతాడు. ఇతను చదువులో రాణించలేకపోతాడు. అక్కడ ఏదీ ఇతనిని ఆకర్షించలేక పోతాయి. మళ్ళీ ఆఫ్రికాకు పారిపోతాడు. ఈ సారి అక్కడే ఉండేట్లు సఫలీకృతుడౌతాడు. ఆ తరువాత నవలలో చాలా వరకు మనకు కనిపించడు.

జాక్స్ తిరిగి వాళ్ళ అన్నయ్య ఉంటున్న స్విట్జర్లాండులో కనిపిస్తాడు. తండ్రి మరణావస్థలో ఉన్నాడని అన్నయ్య ఇంటికి తీసుకొని వస్తాడు. జాక్స్‌కు కనువిప్పు కావటానికి మాత్రం చాలా సమయం పట్టింది. తండ్రి ఇతనిని గుర్తించడు. జాక్స్ ఎంతో పశ్చాత్తాపానికి లోనవుతాడు. ఎంతో వేదనకు గురౌతాడు. ఈ లోకం సంతోషానికి, సౌభాగ్యానికి చేస్తున్న ప్రయత్నంలో ఆయనకు ఎలాంటి భాగం లేకుండ పోయింది. అందుకు ఎంతో దుఃఖిస్తాడు. తన జీవితం మొత్తం ఎటూ కాకుండగనే గడిపాడు. రచయిత ఈ పాత్ర నిర్వహణకు చాలా శ్రమ తీసుకున్నట్లు మనకనిపిస్తుంది.

నవల ముగింపులో అతనిని గూర్చిన పూర్తి అవగాహన మనకు లభిస్తుంది. వాళ్ళ నాన్నగారు చనిపోయిన తరువాత ప్యారిస్ వదిలి జనీవాలో స్థిరపడతాడు. అక్కడ సామ్యవాద నాయకుల సంఘంలో చేరి సంఘ సంస్కరణకు పూనుకుంటాడు. యుద్ధాల వలన కలిగే విపత్తును ప్రజలకు తెలియజేస్తుంటాడు. ఈ నవలలో ఇట్లాంటి యుద్ధం తాలూకు సమాచారం అంతగా మనకు తెలియదు. వీరు అనుకున్నంత గొప్ప సంఘ సంస్కర్తలు కాదని తెలుస్తుంది. కాని జాక్స్ ఉన్నత వ్యక్తిత్వం మాత్రం ప్రజలకు తెలుస్తుంది. తను జనీవాను వదిలి తిరిగి ప్యారిస్ చేరుకొని సామ్యవాద పోరాటం సాగిస్తాడు. మేధావిగా కాకుండ నైతిక విలువలున్న వ్యక్తిగా అభివృద్ధి చెందుతాడు. తను తలపెట్టిన పనులు విజయవంతం కాకున్నా తను మాత్రం నైతిక విలువలను జాగ్రత్తగా కాపాడుకుంటాడు. జాక్స్ ఆశ నిరాశల మధ్య గడిపిన అంతిమ దినాలను రచయిత మార్టిన్ ఎంతో సమయోచితంగా చక్కగా వివరించాడు. ఒక నవలా రచయితగా ఆయనకు ఇదో గొప్ప విజయం.

మనకు ఈ నవలలో జాక్స్ ప్రేమ కథా ఘట్టం ప్రాధాన్యం కలిగున్నది. తను ప్రేమించిన అమ్మాయిని కలుసుకుంటాడు తన జీవితాన్ని విన్నవించుకుంటాడు. ప్రేమలో పడి జీవితంలో ఎన్నో కోల్పోయానని మరెంతో నాశనమైనానని చెప్తాడు. మరణం ద్వారానే ప్రేమ అంతమౌతుందని తెలియజేస్తాడు.

రాజకీయ సూత్రాలు నియమాలు అన్నింటిని తెగనరికి యుద్ధం ప్రారంభమౌతుంది. ఇట్లాంటి పరిస్థితులలో కలిగే నిరాశలోంచి నూతన సిద్ధాంతాలను రూపొందించుకొని పోరాటానికి సిద్ధమౌతాడు. అందుకు త్యాగమే ఆయుధం అనుకుంటాడు. ముందుండి ఇరు సైన్యాల్ని యుద్ధోన్మాదాన్ని విడిచి పెట్టమని ప్రాధేయపడతాడు. ఏమాత్రం సంకోచించకుండ తన సర్వస్వాన్ని వదులుకుంటాడు. చివరికి ప్యారిస్ వదిలి వెళతాడు.

అసమానమైన దీక్షతో ప్రపంచ శాంతికై ప్రయత్నిస్తాడు. స్విట్జర్‌లాండు వెళ్ళే విమానంలో ఎక్కి-యుద్ధం ఆపటానికి పూనుకుంటాడు. ఎంతో మంది విమానంలో ఉండటంచేత ఆ విమానానికి నిప్పంటుకొని కూలిపోతుంది. కాలిన శరీరంతో ఫ్రెంచి సైన్యం ముందు పడిపోతాడు జాక్స్. తూటాల వర్షాన్ని ఆపమని కోరుకుంటాడు.

మార్టిన్ డు గార్డు తన కథానాయకుని పట్ల అవహేళనా భావం చూయించలేదు. బహుశా ఆయన ఈ లోకంలోని దుర్మార్గాన్ని పశుత్వాన్ని చూయించాలనుకున్నాడు. రచయిత యొక్క చేదు అనుభవం మాత్రం ఇక్కడ తేటతెల్లమౌతుంది. ఈ సుదీర్ఘమైన కథ ద్వారా నిస్సహాయతను, చూడలేని పరిస్థితిని చిత్రీకరించటంలో ఆయన సఫలీకృతం చెందాడు.

జాక్స్ థెబల్ట్ మనందరి జ్ఞాపకాలలో కథానాయకుడిగా గుర్తుండిపోతాడు. గొప్ప మాటలు లేకుండగనే మితభాషి అయిన ఈ సామాన్యుడు ఎంతో వైభవాన్ని, పేరు ప్రతిష్టలను పొందాడు. నవలలో ప్రధాన పాత్రగా ఉండి ఎవరిని నొప్పించకుండా సాగిన తీరు చాలా గొప్పది. మనిషిలోని మానవత్వం గురించి తెలియజెప్పి, ఆ మానవత్వాన్ని మేల్కొలపటమే ఇందులోని సారాంశం. రచయిత మార్టిన్ చివరికి మానవునిలోని జీవాత్మకు తన భక్తిపూర్వక నివాళులు అర్పించాడు.

**జీవిత చరిత్ర**

రోజర్ మార్టిన్ డు గార్డు (1881 - 1958) ప్యారిస్‌లోని న్యూలేస్‌సర్‌సేన్‌లో జన్మించాడు. 1906లో పురాతన వస్తు అధ్యయన శాస్త్రంలో పట్టబద్రుడైనాడు. ప్రాచీన నాణాల, భాషల అధ్యయనం పట్ల ఎక్కువ శ్రద్ధ చూయించాడు. ఇటువంటి శిక్షణలో చరిత్రకు సంబంధించిన విషయాలను అతి సూక్ష్మదృష్టితో అభ్యసించాడు. తనలోని వాస్తవికవాద దృక్పథం ఇక్కడి నుండే బలపడటం జరిగింది.

మార్టిన్‌డుగార్డు మొదటి నవల ''జీన్ బారోయిస్'' 1913లో తన స్నేహితుడి సహకారంతో అచ్చు వేయబడింది. ఇందులో ప్రపంచంలో ఉన్నటువంటి రెండు భిన్న ఆలోచనలను సంభాషణ రూపంలో వివరించాడు. క్యాథలిక్స్ చర్చ్‌కు మిగతా స్వేచ్ఛా ఆలోచనల మధ్య జరుగుతున్న తాత్త్విక చింతనకు ఈ పుస్తకం అద్దం పడుతుంది. 1920లో పల్లెటూరి వాతావరణం నిండిన ఒక హాస్యభరితమైన 'లెటెస్టామెంటు డుపిరెలేస్' రచించాడు. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత మార్టిన్ డుగార్డు తన జీవితం మొత్తం రచనా వ్యాసంగానికే అంకితం చేశాడు. మూడు సంపుటాలతో కూడిన 'లేయట్' (సమ్మర్ 1914) ప్రచురణ చాలా ముఖ్యమైన రచన. 1922 - 40 మధ్యలో పన్నెండు సంపుటాలను కూడా రచించాడు. లేస్ థిల్లిబల్ట్'' అన్న పుస్తకం వివిధ సంపుటాలతో కూడిన సుదీర్ఘ వ్యాసంగం. ఈ పుస్తకం మొదటి ప్రపంచ యుద్ధానికి పూర్వమున్న పరిస్థితులను, యుద్ధవాతావరణాన్ని వివరిస్తూ రచించిన అతిపెద్ద పుస్తకం. ఎన్నో మలుపులు తిరిగిన జాక్స్ థెబల్ట్ జీవితం ద్వారా ఒక మధ్య తరగతి జీవన పోరాటాన్ని ఇందులో వివరించాడు.

ఆ తరువాత మరెన్నో చిన్న కథలు రచించాడు. 1932లో అన్‌టాసిచర్న్ ( ది సైలెంటు వాన్) అన్నది ఆయన రచించిన నాటకం. 1931లో కాన్ఫిడెన్స్ ఆఫ్రికియానా ( ఆఫ్రికన్ సీక్రెట్) అన్న మరో చిన్న నవల కూడా రచించాడు. 1951లో రి కలెక్షన్ ఆఫ్ ఆంద్రిగైడ్ అనే పుస్తకం కూడ ఇతను అచ్చు వేసాడు.

# కాలాన్ని కాచి ఒడబోసిన కవి - వసీరా

- మానాపురం రాజాచంద్రశేఖర్

అనుభవం చాలా లోతైంది. దానిని తనివితీరా పొదివి పట్టుకోగలిగినపుడే సారాన్ని ఆకళింపు చేసుకోగలం. అలాంటి సందర్భం ఎప్పుడోకాని సాధారణ పరిస్థితుల్లో మాత్రం తారసపడదు. అయితే కొన్ని నిత్యానుభవాలను ఎదుర్కొంటున్నపుడు మాత్రం రోజువారీ సత్యాలను విశ్లేషించ గలుగుతాం. అందులోని ఎత్తుపల్లాలను ప్రత్యక్షంగా చవిచూస్తాం. కానీ అటూ ఇటూ కాకుండా మధ్యస్తంగా ఉండే మరికొన్ని భిన్నమైన అనుభవాలను కూడా కొన్నిమార్లు తాకి చూడవచ్చు. ఇవి నిత్య జీవితంలో అక్షరసత్యాలుగా మిగిలిపోతాయి. ఇటువంటివాటిలో ఒకదానిని మాటల్లోకంటే వాస్తవ ప్రతిరూపాలైన అక్షరాల్లోనే చదువుకుందాం.

''కాళ్ళు తడవకుండా
మహా సముద్రాల్ని దాటిన మేధావి కూడా
కళ్ళు తడవకుండా
జీవితాన్ని దాటలేడు''

ఇది మనిషికి సంబంధించిన ఒక చారిత్రక సత్యం. ఎందుకంటే మనిషి కాళ్ళు తడవకుండా సముద్రాన్ని దాటింది మానవ పరిణామ దశలో అత్యున్నత స్థాయికి చేరిన తర్వాతనే! ఇక రెండవ దాని విషయంలో ఎపుడూ శాశ్వతత్వమే కనిపిస్తుంది. కంటి తడికి జీవితానికి ముడిపెట్టి గొప్ప సత్య వాక్యాల్నే పలికాడు కవి. ఒక విధంగా చెప్పాలంటే తనకుతాను జరిపిన అంతర్మథన పరిశోధనలో నూటికి నూరిపాళ్లు విజయం సాధించినట్లే.

ఈ రీతిలో నగ్న సత్యాలను వెలికి తీసే ప్రయత్నంలో ఈనాడు ఎంత మంది కవులు సఫలీకృత మవుతున్నారో మనమే ఊహించుకోవచ్చును. అలా ముని వేళ్ళ మీద లెక్కగట్టగలిగినట్టయితే ఈ తరహాకి చెందిన వ్యక్తులు చాలా అరుదుగా కనిపిస్తుంటారు. అలాంటి ఉన్నత ఆశయాలను కలిగి లోతైన అవగాహనతో వచన కవిత్వాన్ని రాస్తున్నవాళ్ళలో ''వసీరా'' ఒకరు. ఇది ఇతను రాసిన ''లోహనది'' అనే కవితా సంపుటిలో ఒక మచ్చుతునక మాత్రమే!

అభ్యుదయ భావాలను పుష్కలంగా నింపుకోవడమే కాకుండా లోతైన తడిని, తేలిక పదాలతో కూడిన భాషని, అర్థవంతమైన భావాన్ని, వ్యంగ్య ధోరణిని నిర్మొహమాటంగా కవిత్వ రూపంలో మనముందు పరుస్తాడు వసీరా. ఇతను వట్టి కవి మాత్రమే కాదు, అస్తవ్యస్తమైన నాగరికతా ఛాయలను ఉతికి, ఆరేసిన మేధావి కూడా. అందుకే ఇతని కవిత్వంలో బలమైన నేపథ్యం, గాఢతలు అడుగడుగునా తొంగిచూస్తుంటాయి.

''ఎంతమందిని జయించిందో ఏమో!
మా చెడ్డ గర్వంగా నా మీదకి లంఘిస్తుంది దుఃఖం
సాచి లెంపకాయ కొడతాను
కళ్ళు తిరిగి నా కాళ్ళ దగ్గర కూలబడుతుంది''

దుఃఖాన్ని జయించడంలోనూ ఓ గొప్ప విజయం ఆధారపడి వుంటుంది. అందులోనూ సహనాన్ని ప్రదర్శించడమంటే చాలావరకూ సఫలీకృతమైనట్లే. ఆ ఓర్పు వసీరాలో ఉంది. అయితే

అది శృతిమించితే ఎటువంటి జీవికైనా ఆగ్రహం తప్పదు. దానితో పాటే మనశ్శాంతిని కోల్పోవడమూ జరుగుతుంది. అలాంటి నిర్బంధం నుంచి బయట పడాలనుకునేవాళ్ళకి ఒక సజీవ మోక్షసాధనం సంగీతం. ఇది ఈ రకమైన బాధితుల పట్ల టానిక్‌లా పనిచేస్తుంది.

''సంగీతం వింటున్నప్పుడు
ఒక ప్రపంచానికి రెప్పమూసి
ఇంకో ప్రపంచానికి రెక్క విప్పుతాను'' ఇది ఈ కవి యొక్క అంతర్గతమైన అనుభూతి. రెండు ప్రపంచాల మధ్య మైత్రిని తెలియజేస్తుంది. శ్రవణేంద్రియాలను పులకింపజేస్తుంది. అది క్రమేపి జ్ఞాపకాల్లోకి ప్రవహిస్తూ ఒక్కసారిగా బాల్య దృశ్యంగా మారిపోతుంది.

''చందమామ నా ఉయ్యాల తొట్టి
నా ఉగ్గిపాల గిన్నె
నా గోరుముద్ద
నా అద్దం'' అని చెబుతూనే మధ్యలో మరోచోట

''చందమామ నేనెగరేసిన తెల్లపావురం'' అని అంటాడు కవి.

సాధారణంగా స్వేచ్ఛకు ప్రతిరూపం పావురం. ఈ నిజమైన స్వేచ్ఛను ఒక్క బాల్యంలో మాత్రమే పొందగలం. ఇందులో భాగంగా కాన్వెంట్ల చదువులు కూడా ప్రముఖపాత్ర వహిస్తాయి.

''యూనీఫాం డ్రస్సుల్తో
రిక్షాలో కిక్కిరిసిన పిచికల గుంపు
తలలు బైటికి పెట్టి
తొంగి చూస్తున్న చందమామలే'' అంటూ బాల్యానికీ చందమామకీ మధ్య విడదీయలేని అవినాభావ సంబంధాన్ని గుర్తు చేస్తాడు ఈ కవి.

మారుతున్న కాల పరిస్థితులతో పాటు బాల్యం కూడా కరిగిపోతుంది. భవిష్యత్తు పెరిగి పెద్దదవుతుంది. క్రమేపీ సమస్యగా మారిపోతుంది.

''పాట చెకుముకి రాళ్ళు చేతులెత్తి చప్పట్లు కొట్టడం
గుండెలోంచి గుండెలోకి నిప్పులు ప్రవహించడం'' మొదలవుతుంది. అలా ప్రవహిస్తున్న నిప్పుల్లోంచి శ్రమజీవుల ఆలాపన ఆరంభమవుతుంది.

''కష్టాలూ కన్నీళ్ళూ ఆశలూ ఇవేగా పాటలూ
గొంతెత్తిన శ్రామిక జీవితమేగా పాటలూ
కష్టజీవుల కదలికలే కదా కళలూ'' అంటూ గుచ్చిగుచ్చి ప్రశ్నిస్తాడు వసీరా. పాట స్వభావాన్ని, తీరును కళల సమ్మేళనంతో పోల్చి చెబుతాడు. ఇదే బాటలో పాట సారాంశ ఫలితాన్ని ప్రకటిస్తాడు.

''నీ పాట వింటుంటే
శబ్దాలను రక్తంలో ముంచి
ప్రాణవాయువుల మీద
గీసిన పోరాట చిత్రం
ఊపిరితిత్తుల్లో పురి విప్పుతుంది'' అంటాడు.

ఆ పోరాట చిత్రమే దృశ్యమై జ్వలిస్తుంది. జాత్యాహంకారవాదుల్ని నిలదీస్తుంది.

''ప్రతి నల్లవాడి దుఃఖంలోనూ
ప్రళయిస్తున్న ఆకాశమై నీ కంఠం
ప్రతి నల్లమనిషి కళ్ళ ఎర్ర జీరల్లోనూ
చెలియలికట్ట దాటుతున్న క్రోధం నీ కంఠం

మొలైస్ మైడియర్'' అంటూ ఆఫ్రికా విముక్తిలో పాలుపంచుకున్న బెంజిమిన్ మొలైస్ ఉరితీతను వ్యతిరేకిస్తూ నల్ల జాతీయులు పోరాట కవితలను ఆలపిస్తారు. ఆ ప్రయత్నంలో భాగంగానే మృత్యువీరుణ్ణి కీర్తిస్తారు.

''నీ మెడకు తాడు బిగిస్తే
నీ కంఠం మృత్యువుని ఉరితీసింది'' అని

మరణ వ్యవస్థను ఎద్దేవా చేస్తారు. అది క్రమేపి యుద్ధవాతావరణాన్ని సృష్టిస్తుంది. సృష్టి మూలాన్ని ధ్వంసం చేయడానికి పూనుకుంటుంది. అందులో ఒకటైన సముద్రపు అంతరంగాన్ని అణుయుద్ధ వాతావరణంలో శోధిస్తాడు వసీరా.

''నా వీపుమీద యుద్ధనౌకలు
నా ప్రశాంత స్వప్నాల మీద
బాంబులు మిగిల్చిన గోతులు
నాకు చూపించకే తల్లీ నా సముద్రమా
అణుమొసలి బోసినవ్వు ముందు
గజగజా వణుకుతున్న పసిపాప'' అంటూ లాలించే ప్రయత్నమూ చేస్తాడు.

అనంతరం యుద్ధ భీభత్సాన్ని ఖండిస్తూ బలైన వైనాన్ని హిరోషిమా, నాగసాకిల రూపంలో చిత్రిస్తాడు.

''రెండు మహా పట్టణాల సైజు భూమిని కత్తిరించి
మృత్యువులో ముంచి ఆరేసారు హంతకులు
వాయు వస్త్రంలో విష సర్పాన్ని మూటగట్టి
పసిపాపలకు కానుకగా ఇచ్చారు దొంగలు''

రెండు ప్రాంతాల ఉనికిని నామరూపాల్లేకుండా నాశనం చెయ్యడంలో ముందడుగు వేసినా, నాగరిక ప్రపంచంలో ఆ ప్రయత్నం నాలుగడుగులు వెనక్కి వేసిందని చెప్పాలి. చరిత్ర పుస్తకంలో చెరిగిపోని దుష్ఫలితాలను ఇప్పటికీ గతించిన చేదుఅనుభవాలుగా మిగిల్చింది. దీనినే వ్యంగ్య భాషలో కళ్ళకు కట్టిస్తాడు కవి.

''ఆ రోజు
ఒక్క చావు తప్ప
తక్కిన ప్రపంచమంతా
గిలగిలా తన్నుకు మరణించింది'' అంటాడు.

వాస్తవిక దృష్టితో పరిశీలించి చూసినట్టయితే ద్వేషం అతని నరనరాల్లోనూ పాకి, ఒకరకమైన నిరసనను ప్రదర్శిస్తుంది. ఇదే భావాన్ని తన కవిత్వంలో చెప్పుకుంటాడు.

''నేను దేన్నైతే ద్వేషిస్తానో
దాన్ని చావగొట్టండి''

ఇలా నిష్పక్షపాతంగా అభిప్రాయాన్ని వెల్లడి చేయడంలో ప్రతి కదలికమీదా కవి దృష్టి కేంద్రీకరించబడుతుంది. అందుకేనేమో నామరూపాల్లేని వారసత్వాన్ని పదునెక్కిన రాళ్ళుగా మారిపొమ్మంటాడు. దాని వలన చేకూరే ప్రయోజనాన్ని కూడా కవి ఆశిస్తాడు.

''ఓ నా గాయపడిన అశ్రువుల్లారా
మీరు రాళ్ళుగా మారిపొండి
మీమీద దొర్లి పదునెక్కుతాను'' అంటాడు వసీరా.

ఇక్కడ కవి కంటున్న కలలు ఎంతవరకూ నిజమవుతాయో తెలియదుగానీ, అతని ఆశయం అందుకు తగిన ప్రయత్నం చేస్తున్నట్లే కనిపిస్తోంది.

ఒక్కోసారి హక్కుల వేటలో పోరాటాలు బలపడటం కళ్ళముందు మెదలుతున్న దృశ్యాలే. అయితే ఇవి ఏ రూపంలో విరుచుకుపడతాయనే విషయం అంత ఖచ్చితంగా ఊహించి చెప్పడం కష్టంగానే ఉంటుంది. ఇదే పరిణామం దేశ వ్యాప్తంగా అల్లుకుంటే మాత్రం అక్కడి స్థితిగతులు తారుమారయ్యే ప్రమాదం లేకపోలేదు. అటువంటి సంఘటనే జెనీవాలో సంభవించింది.

''జెనీవా! జెనీవా!
నువ్వెగరేసిన తెల్లపావురం నేనే
నా హక్కు! నా ఆశ! నా ప్రేమ
నా కోసం నే చేసే పోరాటం అన్నీ నువ్వే'' అంటూనే

ఒకే తాటిపై కలగలిపి నడిపించే ప్రయత్నం చేస్తాడు.

వంచన, రాజకీయాలను మిళితం చేస్తూ 'ద్రోహం' వేళ్ళూని కొనివున్న పరిస్థితిని సునిశిత పరిశీలనతో ఖండించే మార్గాన్ని చేపడతాడు.

''ద్రోహం ప్రపంచవ్యాప్తంగా ఉంది
ద్రోహం అధికార హోదాలో ఉంది
ద్రోహం దొంగల్ని సాయుధంగా రక్షిస్తోంది''

వర్తమాన సన్నివేశానికి ఇది అతికినట్లుగా సరిపోతుంది. కొన్ని కోణాల్నుంచి కాకుండా విశ్వదర్పణంలో మానవ ప్రతిబింబాల్ని చూసినట్లయితే ఈ మాటల్ని వసీరా ఏ సందర్భంలో వాడాల్సి వచ్చిందో మనకర్థమవుతుంది.

మనిషి ఆవిర్భావం అనాగరికతతో మొదలై అంచెలంచెలుగా ఎదుగుతూ నిప్పు జాడను తెలుసుకున్నాడు. రాళ్ళ అవసరాల్ని గుర్తించాడు. అనంతరం భూమిపై పంట వేయడం నేర్చుకున్నాడు. విత్తునాటడం ఆరంభించాడు. ఆ వరసక్రమంలోనే మట్టి విలువను పసిగట్టాడు. తడిమట్టితో అనుబంధాన్ని పెంచుకున్నాడు.

''తడిమట్టి స్వరపేటికలోంచి
తళతళా దూసుకొచ్చిన ఆకుపచ్చని బాకు
నల్లరేగడి మట్టి''

పత్తి పంటను పండించేది రైతుగుండెను మండించేది నల్లరేగడి మృత్తికలే. భూసారాన్ని కడుపులపై దున్నుతూ పైరుభూముల స్వేదజలంతో తడిసిన వేలిముద్రలు పంటగింజలుగా మొలకెత్తుతున్నాయి. బతుకుచిగుళ్ళకు ఆశలు తొడుగుతున్నాయి.

''ఎక్కడ స్వేదబిందువులు
అన్నం మెతుకులు ముందు ఖైదీలుగా నిలబడ్డాయో
అక్కడ పుట్టింది జనం మాతృభాష''

కష్టానికి తగిన ప్రతిఫలాన్ని చెమటోడ్చి సాధించిన రైతు సంపదగా గుర్తించడం అవసరమని భాష ద్వారా స్పష్టం చేస్తున్నాడు వసీరా. ఇది ప్రజల మధ్య పుట్టి పెరిగిందే అయినా మూలం మాత్రం బంధీలతో ముడిపెట్టాడు.

''జనం మాతృభాషను తుడిచిపెట్టలేదు
జనం మాతృభాష పోరు''

అని అంతిమంగా పీడిత వర్గానికి పెద్ద పీట వేస్తాడు. మాతృభాషకు అసలు సిసలైన భాష్యాన్ని చెబుతాడు.

పరిణామ దశలో స్వల్పంగా మార్పులు చోటు చేసుకుంటున్నప్పటికీ మళ్ళీ మధ్యలోకొచ్చే సరికల్లా అనాది సంప్రదాయాన్నే అనుసరించడం జరుగుతోంది. ప్రధానంగా స్త్రీ పుట్టుక విషయంలో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి.

''లోకం వత్తి మీద వెలగాల్సిన కొత్త జీవుల్ని
రబ్బరు చేతుల్తో ఆర్పేస్తున్నందుకు క్షమించు''

అంటూ పుట్టబోయే ఆడ శిశువుకు ముందుగానే క్షమాపణలు వేడుకుంటాడు వసీరా. స్కానింగ్ పేరుతో చేస్తున్న ఘోర కృత్యానికి కలవర పడుతూ ఈ గడ్డపై ఆడ శిశువులకు గల స్థానాన్ని గుర్తు చేస్తున్నాడు. ఈ అమానుషమైన చర్యల్ని తీవ్రంగా నిరసిస్తూ ఆవేశంతో తనుగోడు వెళ్ళగక్కుతున్నాడు.

''మనుషుల్ని బతికుండగానే
పాతేసే కొత్తరకం శ్మశానాలం'' అంటాడు.

హంతక వ్యవస్థను చేతలద్వారా చిత్రిస్తాడు. మనిషిని మనిషి హింసించడంల్లోనూ దోచుకోవడంలోనూ గుడ్డిగా నమ్మి మోసపోవడంలోనూ అరాచకత్వానిదే పైచేయి అవుతోంది.

''రోడ్లన్నీ అంధుల ఊరేగింపులు
కాళ్ళకి తగిలేవి మొండాలు, తలలు
ఒకడి కడుపు
మరొకడి జిప్‌బాగ్''గా వసీరా అభివర్ణిస్తాడు.

విధ్వంసానంతర దృశ్యాన్ని చూపిస్తాడు. దోపిడీపై ఆధారపడి వంచన ప్రభావంలోంచి తేరుకోలేని అసక్తతను నిరూపిస్తాడు. ఈ సమయంలోనే మరోవైపు నిరుద్యోగం పెనుభూతంలా వచ్చి వాలుతుంది.

''అన్నా! నాకుద్యోగం వచ్చింది' అని
రైలుకట్ట దగ్గర తెగిపడ్డ మొండెం
నిన్ను కౌగిలించుకుని చెప్తే
అది పీడకల కాదు సుమా ముమ్మాటికీ నిజమే''నని

తెగిపడిన శవం సాక్షిగా విషయాన్ని తేటతెల్లం చేస్తాడు. విజయం అపజయంగా మారిన సందర్భాన్ని చర్చాంశనీయంగా మలుస్తూ దాని వెనుక వున్న లోటుపాట్లను తలక్రిందులైన విధానాన్ని నిలదీసే ప్రయత్నం కనిపిస్తుంది.

''పోస్టుమార్టం రిపోర్టుల్లో
చావు కుళ్ళికంపు కొడ్తుంది''

నిజానికి ఇక్కడ కుళ్ళికంపు కొట్టేది నానాటికీ దిగజారిపోతున్న వ్యవస్థ మాత్రమే! పరిస్థితులు చేజారిపోతున్న సమయంలోనూ అంచనాలు తారుమారవుతున్న సందర్భాల్లోనూ అవసరాలకు ఆర్థికవ్యవస్థ అవరోధంగా నిలుస్తోంది. ఈ దుస్థితి నుంచి బయట పడాలంటే ప్రయత్నం తలకు మించిన భారమే అవుతుంది. ఇక సామాన్యుల గతేమిటి? రోజూ ఇన్ని గాయాలను దోసిళ్లలో నింపుకోవడమే!

''అతనెవరో బియ్యపు గింజమీద
ఇందిరాగాంధీని చూపించాడట
నేనూ అదే బియ్యపు గింజమీద
మహబూబ్‌నగర్, కలహందీ
ఆకలి చావులు చూపించగలను''

దేశంలో దారిద్ర్యం మితిమీరినపుడల్లా ఆకలి చావులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తుంటాయి. అందులోనూ ఆర్థికంగా చితికిపోయిన కరువు ప్రాంతాల్లో ఈ తాకిడి మరింత ఉధృతంగా ఉంటుంది. ఈ తరుణంలోనే మహబూబ్‌నగర్, కలహందీ మరణవార్తలు కవి గుండెలో రంపపు కోతలై అంతర్గత చిచ్చును రగిల్చాయి. ఆకలి బాధను రెట్టింపు చేసాయి.

ఇంకా ఆ గాయాల నుండి తేరుకోకముందే కవి జీవితంలో మరో విస్ఫోటనం సంభవించింది. తండ్రి రూపంలో వున్న అతని ఇంటి పై కప్పు ఎగిరి పోయింది. అయినా చలించడానికి కవి ఏ మాత్రం ఒప్పుకోడు. పుట్టెడు దుఃఖంలో సైతం విషాదాన్ని దిగమింగడానికి ప్రయత్నించే సాహసం చేస్తాడు.

''నా కన్నీరు తుడిచే అవకాశం
ఎవరికీ ఇవ్వను
నేను దుఃఖాన్ని గడగడా తాగి
భొళభొళా నవ్వగలను'' అంటాడు.

అలా అనడంలో పైకి మండుతూ నవ్వడం కనిపిస్తుంది. ఈ నవ్వులో ఎన్నో అగ్ని పర్వతాలు దాగున్నాయి. వేల ప్రకంపనాలు దారిపొడుగునా గుండెల్ని చీలుస్తూనే ఉంటాయి. అయినా కవి తన గాంభీర్యమైన చిరునవ్వును వీడలేదు. ఆత్మధైర్యం ఆఖరి వరకూ అమ్మై అతడిని ఓదార్చుతూనే ఉంటుంది.

# మానవ విజయ విహారం

- డా. దేవరాజు మహారాజు

శాస్త్రవైజ్ఞానిక రంగాలలో ముఖ్యంగా వైద్య రంగంలో అనూహ్యమైన మార్పులు సంభవించాయి. సగటు మనిషి జీవిత కాలం పెరిగింది. అమెరికాలో మనిషి జీవిత కాలం 1900 లో సరాసరి 47 ఉండేది. అది 1999లో 76కు పెరిగింది. అంటే వందేళ్ళలో సుమారుగా 30 యేళ్ళ జీవిత కాలం పెరిగింది. 'ప్రివెంటివ్ మెడిసిన్' ప్రాముఖ్యం సంతరించుకుంది. హై బ్లడ్ ప్రెషర్‌కు, బ్లడ్ షుగర్‌కు, ఎతిరోస్క్లెరోసిస్‌కు మంచి మందులు వచ్చాయి. అల్‌జిమర్స్ వ్యాధిగ్రస్తులకు కూడా కొత్త ఆశలు కలుగుతున్నాయి. విటమిన్ - ఇ, ఆంటీ ఆక్సిడెంట్స్ వంటి వయోనిరోధక ఔషధాల వాడకం ఎక్కువైంది. వీటి వాడకం వల్ల రోగ లక్షణాలు నెమ్మదిగా బహిర్గతమవుతాయి. బాధ తగ్గి, ఉపశమనం కలుగుతుంది. వ్యాధి తీవ్రతరమై, మానవ శరీరాన్ని మట్టుబెట్టకుండా ఈ ఔషధాలు అడ్డుకుంటాయి. 'మ్యాడ్ కౌ', 'పార్కిన్‌సన్స్' వ్యాధుల కు కూడా టీకాలు వచ్చే అవకాశాలున్నాయి.

పందొమ్మిదవ శతాబ్దిని పట్టి పీడించిన టి.బి., ఇరవయ్యవ శతాబ్దిని గజగజలాడించిన కేన్సర్ క్రమక్రమంగా తలొంచుకున్నాయి. తొలి దశలోనే కేన్సర్‌ను గుర్తించి, ఒక పద్ధతి ప్రకారం వైద్యం చేయడం వల్ల, అన్ని రకాల కేన్సర్‌లూ ఒక కొలిక్కి వస్తున్నాయి. తమ విశ్వరూపంతో మానవ జీవితాన్ని అల్లకల్లోలం చేయకుండా జారుకుంటున్నాయి. శాస్త్రజ్ఞుల ప్రయత్నాలు ఇలాగే కొనసాగితే మరో ఇరవై అయిదేళ్ళలో కేన్సర్ పూర్తిగా తుడిచి పెట్టుకుపోయే అవకాశాలున్నాయి. జన్యు లోపాల వల్ల కేన్సర్ వస్తుందని శాస్త్రజ్ఞులు అంటున్నారు. జన్యు ఉత్పరివర్తన సమయంలో జీవకణ విభజన ఒక నియంత్రణకు లోబడి వుండక, అదుపు తప్పుతుంది. దీన్ని సరైన సమయంలో తెలుసుకుని, నిర్ధారించుకుని, నిరోధించాల్సిన అవసరం ఉంటుంది. ఈ తరం వైద్యులు దీన్ని ప్రతిభావంతంగా నిర్వహిస్తున్నారు. ఇరవయ్యవ శతాబ్ది చివరి దశకంలో ఎయిడ్స్ మానవాళిని భయభ్రాంతులను చేసింది. ప్రపంచంలో అది ప్రమాదకరమైన వైరస్‌గా గుర్తించబడింది. ఎయిడ్స్ ఉనికి తెలుసుకున్న రెండు సంవత్సరాలలోనే హ్యూమన్ ఇమ్యునో డెఫిసియన్సీ వైరస్ (హెచ్. ఐ. వి) గుర్తించబడింది. ఒకవైపు అధ్యయనాలు, పరిశోధనలు జరుగుతూ ఉండగానే, మరోవైపు కొన్ని మిలియన్ల మంది ఎయిడ్స్‌కు గురవుతూ వచ్చారు. ప్రజల్లో చైతన్యం కలిగి దీన్ని నిరోధించడంలో సహకరించక పోతే, 2025 నాటికి ఇది తీవ్రమైన సమస్యగా పరిణమించవచ్చు. కానీ ఆ పరిస్థితి రాదని ఆశిద్దాం. దెబ్బతిన్న అసంక్రామ్య వ్యవస్థ (ఇమ్యూన్ సిస్టమ్)ను పునరుద్ధరించడానికి మందులెన్నో వాడుకలోకి వచ్చాయి. అయితే ఆర్థిక కారణాలు వల్ల పేదలు, సామాన్యులు వీటిని ఉపయోగించుకోలేని దుస్థితి నెలకొంది. కోతుల మీద పరిశోధనలు మంచి ఫలితాలనిస్తున్నందువల్ల ఎయిడ్స్‌కు టీకాలు వస్తే గనక, ధనిక బడుగు వర్గాలనే భేదం లేకుండా ప్రపంచ వ్యాప్తంగా అవి అందరికీ అందుబాటులోకి వస్తాయి.

ఇక ముందు ముందు వైద్యం రోగ లక్షణాలను బట్టి చేయకుండా, రోగి జన్యు నేపథ్యాన్ని (జెనెటిక్ ప్రొఫైల్) పరిగణనలోకి తీసుకుని చేయాల్సి ఉంటుంది. రోగి జన్యు సమాచారమంతా కంప్యూటర్ చిప్స్‌లో భద్ర పరచాల్సిన అవసరం ఉంటుంది. జలుబు, ఫ్లూలకు 2025 నాటికి ప్రపంచ వ్యాప్తంగా

టీకాలు వాడుకలోకి వచ్చే అవకాశం ఉంది. బెల్జియంలోని ఘెంట్ విశ్వవిద్యాలయ శాస్త్రజ్ఞులు ఇటీవల 'యం 2' అనే ప్రోటీను కనుగొన్నారు. ఇది అన్ని రకాల జలుబుల్ని, ఫ్లూలను అరికడుతుందని అంటున్నారు. ఈ విధంగా ప్రమాదకరమైన వ్యాధులన్నింటికీ శాశ్వత పరిష్కారాలు అన్వేషిస్తున్నాడు మనిషి! అంతేకాదు, క్లోనింగ్ పద్ధతిలో డాలీ గొర్రెను సృష్టించిన తర్వాత, జీవ శాస్త్రజ్ఞుల ఆత్మస్థైర్యం ఇనుమడించింది. ఇప్పుడిక అంతరించి పోయిన జీవ జాతుల్ని పునరుద్ధరించే దిశగా వారి ప్రయోగాలు సాగుతున్నాయి. మంచి లక్షణాలుగల జన్యువుల్ని ఏరి ఏరి పిండ దశలోనే ప్రవేశ పెట్టగల కాలం వస్తోంది. వంశపారంపర్యంగా వచ్చే బట్టతల, హృద్రోగం, చక్కెర వ్యాధి , అంగవైకల్యాలు వంటి వాటినన్నింటినీ అధిగమించి, అందమైన రూపు రేఖల్ని, మంచి శరీర దారుఢ్యాన్ని సంతరించుకునే అవకాశాలు దగ్గర పడుతున్నాయి. ఇది అంత తేలికైన విషయమేమీ కాదు. కొన్ని నైతిక, మానవత్వ సమస్యలు తలెత్తే అవకాశం కూడా ఉంది. అయితే వాటిని అధిగమించి, ముందుకు పోగల మనో నిబ్బరం కూడా మనిషికి ఉంది.

వైరస్ వ్యాధుల్ని కూడా మనిషి తట్టుకో గలుగుతున్నాడు. రాగల కాలంలో డి ఎన్ ఎ, జెనెటిక్ కోడ్‌లకు సంబంధించిన పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని మనిషి జీవాయుధాల్ని ( బయోలాజికల్ వెపన్స్) తయారు చేసే ప్రమాదం కూడా ఉంది. దీనినే లోతుగా తరచి చూస్తే ఒక విషయం అర్థమవుతుంది. మనిషికి ప్రధాన శత్రువు మనిషే అయినట్లు, మనిషి ప్రధాన ఆయుధం అతని 'మెదడే' అతని రక్షణ కవచం కూడా అతని మేధస్సే.

శాస్త్రజ్ఞులు వ్యాధి కారకాల మీద ప్రయోగాలు చేస్తున్నప్పుడు ఒక్కో వ్యాధి ఎలా వ్యాపిస్తుంది? అనేది అధ్యయనం చేస్తారు. ఆ వ్యాధిని ఎలా అదుపు చేయాలన్నది ఆ తరువాత కనుగొంటారు. ఈ దశల్లో ఏదో ఒక చోట వ్యాధి కారకాల్ని విడుదల చేసి, పంటల్ని నాశనం చెయ్యొచ్చు. అడవుల్ని నాశనం చెయ్యొచ్చు. జంతుజాలాన్నీ, మానవ ప్రపంచాన్ని కూడా మట్టు బెట్టొచ్చు. అంటే ఒకవైపు మనిషి మరణాన్ని వాయిదా వేస్తూ, మరోవైపు దానికే చేరువౌతున్నాడు. ఈ సమస్యల్ని పరిష్కరించుకోగలిగితే మాత్రం ఇక మనిషికి తిరుగుండదు.

ఇతర రంగాలలో ఎంత గొప్ప పరిశోధనలు సాగుతున్నా జీవశాస్త్ర వేత్తల కృషి వాటన్నిటి కంటే ఒక అడుగు ముందే ఉంది. అన్నిటికీ కంప్యూటరే శరణ్యం అని గుడ్డిగా నమ్మే ప్రబుద్ధులు జీవ రసాయనిక వైద్య రంగాల ఔన్నత్యాన్ని కళ్ళు తెరచి గుర్తించక తప్పదు. ముందు మనిషి ఆరోగ్యవంతుడై వుండాలి. అతడు విద్యావంతుడై జ్ఞాన మార్జించగలగాలి. ఆ తరువాతే కంప్యూటర్ అవసరమౌతుంది, మనిషి జీవితం సుఖమయం కావడానికి కంప్యూటర్ ఒక సాధనం మాత్రమే! అదే జీవితం కాదు. మానవ జీవితాన్ని మలుపు తిప్పాలన్నా, ప్రగతి పథంలోకి తీసుకుపోవాలన్నా నిరంతరం జీవశాస్త్ర పరిశోధనలతో పాటు ఇంకా ఎన్నో రంగాలలో కృషి జరుగుతూ ఉండాలి. 'జెనెటిక్ ఇంజనీరింగ్' ఫలితంగా ఈ 21వ శతాబ్దం అంతానికి ఇంకా దృఢమైన మనుషులు, ఇంకా గొప్ప మేధావులు పుట్టుకు వచ్చే అవకాశం ఉంది. అతి చిన్న వయసులోనే అమోఘమైన తెలివితేటలు ప్రదర్శిస్తున్న నేటి బాల బాలికల్ని చూస్తే ఈ అభిప్రాయం బలపడుతోంది.

# ప్రపంచ శాంతికి కావాలి అంతరంగ శాంతి

మూలం : గోయెంకా

అనువాదం : మిసిమి వర్క్‌షాప్

2000 ఆగస్టు 29న, న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి సాధారణ సమావేశ మందిరంలో నూతన సహస్రాబ్ది శాంతి శిఖరాగ్ర సమావేశంలో విపస్సనాచార్య యస్. యన్. గోయెంకా ఉపన్యాసానికి సరళానువాదం. (నూతన సహస్రాబ్ది శాంతి శిఖరాగ్ర సమావేశంలో గోయెంకాజీ, ఆగస్టు చివరలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో వేయిమంది ప్రపంచ ప్రఖ్యాత మత, ఆధ్యాత్మిక నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఐక్యరాజ్యసమితి సాధారణ కార్యదర్శి కోఫీ అనన్ నిర్వహించారు. ఈ సమావేశ ఉద్దేశం మత సహనాన్ని పెంపొందించి, శాంతిని నెలకొల్పడం, మతాల మధ్య సామరస్యాన్ని ఇనుమడింప జేయడం. అనేక దృక్పథాలు అభివ్యక్తమయ్యాయి. అభివ్యక్తమైన అభిప్రాయాలలో అనైక్యత బాగానే కానవచ్చింది. గోయెంకాజీ తమ ఉపన్యాసంలో వివిధ మత, ఆధ్మాత్మిక మార్గాల మధ్య ఉన్న సామాన్య లక్షణాలను బహిర్గతం చేశారు. ఆయన మాటలను హర్షధ్వానాలతో స్వీకరించారు శ్రోతలు.

మిత్రులారా, ప్రపంచ మత, ఆధ్యాత్మిక నాయకులారా : మనమందరం, మానవాళికి సేవ చేయడానికి కలిసిన ఈ సమయం అద్భుతమైంది. మతం అంటే మనుషులను కలిపేది. ఆపని చేయలేక పోతే అది మతమే కాదు. విడదీస్తే అది ఏమీ కాదు.

'మార్పిడి' ని గురించి అనుకూలంగాను వ్యతిరేకంగాను ఎంతో చర్చించారు. 'మార్పిడి' ని నేను వ్యతిరేకించను. పైగా నేను దానికి అనుకూలుడను. కాని ఒక మతం నుంచి మరొక మతానికి మార్చడానికి మాత్రం కాదు. దుఃఖం నుంచి సుఖానికి మార్చడానికి నేను అనుకూలం. అది బంధాల నుంచి విముక్తం కావడానికి మార్పిడి. క్రౌర్యం నుంచి కరుణకు మార్పిడి అది. అదీ నేటి ప్రపంచానికి కావలసింది. అదీ నేటి ఈ సమావేశం సాధించవలసింది.

ప్రపంచానికి, మొత్తం మానవాళికి ప్రాచీన భారత దేశం ఒక శాంతి సందేశాన్ని అందించింది. అంతే కాదు శాంతి సాధనకు, సమరసానికి అది ఒక విధానాన్ని, ఉపాయాన్ని గూడ ఇచ్చింది. నాకు అనిపిస్తుంది గదా, మానవ సమాజంలో శాంతి నెల కొనాలని మనం కోరుకుంటే, మనం వ్యక్తులను విస్మరించ రాదు. వ్యక్తి ప్రశాంతంగా లేకపోతే ప్రపంచంలో శాంతి ఎలా ఉంటుందో నాకు అర్థం కాదు. కోపంతో, ద్వేషంతో, అతలా కుతలమైన మనస్సుతో నేను ఉంటే, ప్రపంచానికి శాంతిని ఎలా ఇవ్వగలను? అందుకని జ్ఞానోదయమైన వారు చెప్పారు. ''ముందు నీలో నీవు శాంతిని నెలకొలుపుకో''. ఒకడు తాను నిజంగా శాంతంగా ఉన్నానా లేదా అని పరీక్షించుకోవాలి. ఋషులు, ద్రష్టలు అందరూ గూడ ''నిన్ను నీవు తెలుసుకో'' మని సలహా ఇచ్చారు. ఆ తెలుసుకోవడమనేది బుద్ధి పరంగాను, ఔద్వేగిక పరంగాను, భక్తి పరంగాను కాదు, వాస్తవిక అనుభవిక స్థాయిలోనే తెలుసుకోవాలి. నీవు

ఎప్పుడైతే, నిన్ను గురించి నీవు అనుభవికస్థాయిలో సత్యాన్ని గ్రహిస్తావో, జీవిత సమస్యలు వాటి పరిష్కారాన్ని అవే వెదుక్కొంటాయి.

నీవు సార్వత్రిక నియమాన్ని, ప్రకృతి ధర్మాన్ని, నీవు మరోవిధంగా భావించదలచుకొంటే, దివ్య నియమాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించు. ఈ నియమం ప్రతి ఒక్కరికి అన్వయిస్తుంది: ''నేను కోపాన్ని, ద్వేషాన్ని, అహితాన్ని తెచ్చుకొంటే, దానికి మొదట బలి అయ్యేది నేనే. మొదట హాని జరిగేది నాకే. ఆ తరవాతే, ఇతరులకు హాని కలుగుతుంది. ఇది ప్రకృతి ధర్మం. నా మనస్సులో ఏమాత్రం నకారాత్మక గుణం కలిగినా, నా శరీరంలో ప్రతి చర్య మొదలవుతుంది. నా శరీరం వేడెక్కుతుంది. మండుతుంది. దడ, తన్యతలు వస్తాయి. నా పరిస్థితి దయనీయ మవుతుంది. నాలో నకారకత లేస్తే అది నాకే పరిమితం కాదు. బదులుగా దానిని ఇతరుల మీదకి పారిస్తాను. చుట్టూ ఉన్న వాతావరణాన్ని చెడగొట్టి అందరికీ తన్యత కలిగిస్తాను వారంతా దుఃఖితులవుతున్నారు. నేను సుఖ శాంతుల గురించి మాటాడుతున్నప్పటికీ, మాటాడం కంటే ముఖ్యమైంది నా శరీరంలో జరిగేది. నాలో నకారాత్మకత జనించక పోతే, నేను శాంతిని అనుభవిస్తాను. దీనిని నేను నాలో చూడగలను.

ఒకని మతం, జాతి, దేశం, సంప్రదాయం ఏదైనా కావచ్చు, అతనిలో నకారాత్మకత (అహితం) జనిస్తే అతడు బాధపడక తప్పదు. ప్రకృతే దండన విధిస్తుంది. ఆ ప్రకృతి ధర్మాన్ని వ్యతిరేకించిన వారిలో ఇప్పటికిప్పుడే, ఇక్కడికిక్కడే ఆ నరకాగ్ని జ్వలిస్తుంది. వారు నాటిన ఆ విత్తనం ఆనరకాగ్ని. మరణం తరవాత వారికై వేచి ఉండేది ఆ నరకాగ్నే. అలాగే నేను ఆ ప్రకృతి నియమాన్ని అనుసరించినట్లయితే, నా మనస్సును శుద్ధంగా ప్రేమ, కరుణలతో అట్టి పెట్టుకుంటే మరణానంతరం నాకోసం వేచి ఉంటే స్వర్గ సుఖం. నేను నాటిన ఈ విత్తనానికి మరణానంతరం ఫలితంగా స్వర్గరాజ్యం లభిస్తుంది. అలాంటప్పుడు నన్ను హిందువన్నా, ముస్లిం అన్నా, క్రైస్తవుడన్నా, జైనుడన్నా తేడా ఏమీ లేదు; మనిషిని. మనిషి మనిషే. మానవ మనస్సు మానవ మనస్సే.

కనుక 'మార్పిడి' అనేది మలిన మనస్సు నుంచి అమలిన మనస్సుకు. ఈ రకమైన మార్పిడి మనషుల అనేకమైన అద్భుత విధాలుగా మారుస్తుంది. ఇది మంత్రమూ కాదు, మాయా కాదు ఇది మనిషిలో లోపల జరిగే మనస్సు పదార్థలు ప్రతి చర్యా పరిశీలనా శాస్త్రం. మనస్సు శరీరాన్ని, నా శరీరం మనస్సును ఎలా పరివర్తిస్తుంది అనే దానిని పరిశీలించడం, చాల ఓపికతో సహనంతో గమనించి నట్లయితే ప్రకృతి నియం చాల స్పష్టమవుతుంది. ఎప్పుడు మానసికంగా నకారాత్మకత (అహితం) జనించినా అప్పుడు బాధ కలుగుతుంది. అటువంటిది లేకపోతే శాంతి సుఖాల ననుభవిస్తాడు. ఈ ఆత్మ పరిశీలన పద్ధతిని ప్రతి ఒక్కరు అనుసరించవచ్చు.

ప్రాచీన భారతంలో బుద్ధుడు బోధించిన ఈ పద్ధతి ప్రపంచం అంతా వ్యాపించింది. ఈ రోజు కూడ, ఆ ప్రయోజనాన్ని పొందడానికి వివిధ వర్గాల నుంచి సంప్రదాయాల నుంచి మతాల నుంచి

వచ్చి ఈ పద్ధతిని నేర్చుకొంటున్నారు. అయినా వారు తమను తాము హిందువులు గానో, జైనులుగానో, క్రైస్తవులు గానో చెప్పుకోవచ్చు. ఈ ముద్రల వల్ల తేడా ఏమీ రాదు. మనిషి మనిషేగదా. తేడా ఎక్కడ ఉందంటే, వారు దానిని ఆచరించినకొలదీ, నిజమైన ఆధ్యాత్మిక వాదులవుతున్నారు. ప్రేమ, కరుణలతో నిండిన వారవుతున్నారు. వారు ఆచరించేది ఇతరులకూ తమకూ మంచి కలిగిస్తుంది. ఒకడు ప్రశాంతుడైనప్పుడు తనచుట్టూ ఉన్న వాతావరణం మొత్తం శాంతితో చల్లబడుతుంది. అతనిని ఎవరైన కలవడం సంభవించినప్పుడు అతడూ శాంతిని అనుభవిస్తాడు. ఇలా మానసికంగా వచ్చిన నిజమైన మార్పునే మనం కోరవలసింది, మరి ఏ ఇతరమైన మార్పిడికి అర్థం లేదు.

ప్రపంచానికి భారత దేశం అందించిన హితకార సందేశాన్ని చదవడానికి నాకు అనుమతి ఇవ్వండి. 2300 సంవత్సరాల క్రితం రాతిమీద చెక్కిన అక్షరాలు. ఇవి అశోకుడు చెక్కించిన అక్షరాలు. పరిపాలన ఎలా ఉండాలో చెప్పిన ఆదర్శ పాలకుడు చెక్కించిన అక్షరాలు. మనకు అతడు చెబుతాడు: ''ఎవడైన తన మతాన్ని మాత్రమే గౌరవించి ఇతర విశ్వాసాలను తిట్టరాదు''. మన ఈ కాలానికి ఇది చాల ముఖ్యమైన సందేశం. ''ఇతరులను తెగడి, తన మతాన్ని మాత్రమే గౌరవించుకొనే'' సంప్రదాయం మంచిదనేవారు మానవాళికి కష్టాలనే తెచ్చి పెడుతున్నారు. ఇంకా అశోకుడు ఇలా అంటాడు: ''బదులుగ, అనేక కారణాల వల్ల ఇతర మతాలను గౌరవించాలి.'' మతం అని పిలవడానికి అర్హమైన ప్రతి మతంలోను ప్రేమ, కరుణ, పరహితం ఉన్నాయి అంతర్గతంగా. ఈ కారణంగా మనం ప్రతి మతాన్ని గౌరవించాలి. కాని పైకి కనిపించే మత రూపాలు - కర్మ కాండ, పండుగలు, ఆచరణలు, సంప్రదాయాలు, నమ్మకాలు - వేరువేరుగా ఉంటాయి. ఈ పైపై రూపాలను చూసి మనం కొట్టు కోవద్దు. బదులుగా పై చెప్పిన మత సారాన్ని గౌరవిద్దాం. అశోకుడు చెప్పినట్లుగా, ''అలా చేయడం వల్ల, ఒకడు తన మతం ఎదుగుదలకు కృషి చేసినట్లవుతుంది. అంతేకాదు ఇతరుల మతాలకు సేవ చేసినట్లవుతుంది. అలా కాక మరో విధంగా పని చేసినట్లయితే, అతడు తన మతానికి తానే గొయ్యి తవ్వుకొంటున్నాడు. ఇతరుల మతాలకు చెరుపు చేస్తున్నాడు.''

ఇది మన అందరికీ ఒక తీవ్ర హెచ్చరిక! ''నా మతాన్ని నేను పైకెత్తుతాను'', అని అనుకొంటూ ఒకడు తన మతాన్ని గౌరవించి ఇతర మతాలను తిడితే, అతడి చర్య అతని మతానికే తీవ్ర అఘాతమవుతుంది. అంతిమంగా అశోకుని ధమ్మ సందేశం: ''అందరం విందాం: ఐక్యత మంచిది, తగవులు కావు. ఇతరులు చెప్పిన ధర్మాలు వినడానికి సానుకూలంగా ఉందాం''. విభేదిస్తూ, తిడుతూ కూచోక, ప్రతిమతం చెప్పిన సారానికి ప్రాముఖ్యం ఇద్దాం. అప్పుడు నిజమైన శాంతి సామరస్యాలుంటాయి.

ధమ్మం అనేది బౌద్ధం కాదు, శిక్కు కాదు, హిందూ కాదు, ముస్లిమ్ కాదు
ధమ్మం అనేది హృదయ నైర్మల్యం, శాంతి, సుఖం, భద్రతలు.

# మహాభారతమూ - రామాయణమూ

మూలం : డా॥ ఇరావతీ కర్వే అనువాదం : డా॥ పెదపాటి నాగేశ్వరరావు

(గత సంచిక తరువాయి)

## అయోధ్యాకాండ

**భరతభావం:** ఈ భాగానికి భరతుని దివ్యం అని పేరు పెట్టాలనుకుని వ్రాశాను. కాని మరాఠీలో వామన పండితుల వారు యీ కథాభాగాన్నే తీసుకుని 'భరతభావం' అని సుందరంగా చెప్పారు.

''కరుని నందన జానకీ నాయకా

భరతభావ నిరూపిన ఆయకా'' అంటాడు. అదే నాకు స్మృతికొచ్చింది. దివ్య అనే పెద్ద మాటకన్నా 'భావం' అనే మాట అన్నివిధాలా ఉచితంగా తోచింది. వామన పండితుల్ని స్మరించుకుంటూ నేనాశబ్దాన్నే వాడుతా! వారు చెప్పిన యీ కథ పద్యంలో ఉన్నదాన్ని నేను వచనంలో చెబితే ఉపయోగమేముంది? ఇప్పుడు నాముందు పండిత సంస్కారణ పొందిన రామాయణ గ్రంథం ఉంది. పాపం ఆకాలంలో అది ఆయనకు లేదు గదా!

దార్లో పడిపోయిన దశరథుడ్ని కౌసల్య మహలుకు చేర్చింది. తనవల్ల జరిగిన దానికి సిగ్గుపడుతున్నాడు. సుమంతుడితో లక్ష్మణుడిలా అన్నాడట. 'వరదానం వల్లనే యీ అనర్థాలన్నీ కలిగాయి' అని (2-52-27). వరదానమే వీటన్నిటికీ మూలం కూడా.

రాముని కోసం ఏడ్చీ ఏడ్చీ దశరథుడు నీరసించాడు. కౌసల్య కూడా ధిక్కరించింది. రాముడు తల్లితో రాజును ఎక్కువ కష్టపెట్టవద్దు, దుఃఖింపజేయవద్దన్నాడు. కౌసల్య దాన్ని పట్టించుకోలే. తీవ్రమైన మాటలతో బాధించింది.

రామమాత్రా క్రుద్ధయారాజా పరుషం వాక్యం శ్రవితః
హతం త్వయారాజ్యమిదం సరాష్ట్రం హతస్తథాత్మా సహమం త్రిభిశ్చ
హదాసపుత్రారిమ హతాచపౌరాః సుతశ్చ భార్యా చతవ ప్రహర్షే. (2.55.20)

నిన్ను నివ్వూ రాజ్యాన్నీ మంత్రుల్నీ అందర్నీ చంపావు. నన్నూ నా కొడుకునూ చంపావు. నీవూ నీ పెళ్ళామూ, నీకొడుకూ మాత్రం ఆనందంగా ఉండండి. నీకు భరతుని పైన తప్ప మేమెవ్వరమూ నీకు పట్టం - అన్నది. పధ్నాలుగేళ్ల తర్వాత రాముడొస్తాడులే అనే ముందే ఆమె ఇలా అన్నది.

ఏవం కనీయసాభ్రాత్రా భుక్తం రాజ్యం విశాంపతే
భ్రాతాజ్యేష్ఠో వరిష్ఠశ్చ కిమర్థం నావమన్యతే
నపరేణాహృతం భక్ష్యం వ్యాఘ్రఃఖాదితుమిచ్ఛతి
తథాహ్యేత్త మిదం రాజ్యం హృతసారాం సురామివ
నాభిమన్తు మలం రామో! (2.55.11.13)

చిన్న తమ్ముడే రాజ్యాన్ని అనుభవించాడో ఆరాజ్యాన్ని అన్న స్వీకరిస్తాడా? ఇతరులు తెచ్చిన మాంసాన్ని పెద్దపులి తింటుందా? అలా వచ్చిన రాజ్యం చప్పటి మద్యం లాంటిది. రాముడెంతమాత్రమూ స్వీకరించడు.

సవతులిద్దరి వాదనా ఒకేలా ఉంది. కైకగూడా ఇలాగే అంది. కౌసల్యకూడా భరతుడు జేసిన ఎంగిలి రాజ్యాన్ని రాముడెలా స్వీకరిస్తాడన్నది. ఇలాంటి కఠిన వాక్యాలు విన్న రాజుకు తన తప్పు

తెలిసింది. రాముడు వెళ్లే ముందు ఆయనకు సర్వ సౌకర్యాలు చేయాలనుకున్నాడు. మళ్లీ రాముడు వచ్చిన తర్వాత కూడ తగిన సౌకర్యాలు రాజ్యము ఇచ్చేవాడేమోకాని కైక దేనికీ అంగీకరించలేదుగదా ఏమీ లేని ఉత్తి సింహాసనమిస్తావా? భరతుని కని నిలదీసింది అనేక విదాల దుఃఖంలో ఉన్న కౌసల్యను సుమిత్ర ఓదార్చింది. అన్నమాటలకి కౌసల్య రాజుముందు చేతులో జోడించి క్షమాభిక్ష వేడింది. అప్పటికి ఆమె శోకం తగ్గలే.

ఇమాంగిరం దారుణ శబ్దసంశ్రితాం నిశమ్యస్వదుష్కృతం
చాపిపునస్తాంస్మరక (2-55-21)

వయస్సులో ఉన్నప్పుడు దశరథుడు ఒక ముని కుమారుడ్ని చంపిన విషయం క్లుప్తంగా చెబుతాడు. శ్రవణుడనే వాడిని చంపగా అతని తలిదండ్రులు శోకంతో చనిపోయారు అలాగే పుత్రశోకంతో నేనూ చస్తాను. చేసుకొన్నవారికి చేసుకున్నంత, అన్నట్లు అనుభవించక తప్పదు. దశరథుడు శబ్దబేది నేర్చి తన విద్య పరీక్షించుకొందామని అడవికి వెళ్ళి ఒక శబ్దము విని బాణం విడిచాడు. అది పోయి నీళ్ళు ముంచుతున్న ఒక ముని కుమారునికి తగిలి అతడు మరణించాడు. దశరథుడు ఆ ముని కుమారుడి లా వెళ్లి కబోదులైన ముసలి దంపతులకు నీళ్లు ఇచ్చాడు. జరిగింది తెలిసి ముసలిమునులు మాలాగానే పుత్రశోకంతో నీవు మరణింతువు గాక! అని శపిస్తారు. తల్లిదండ్రుల్ని కావడిలో ఉంచుకొని వెళ్ళాడని మరాఠీ పాటల్లో ఉంది. కాని కథలో లేదు. వృద్ధులకు అన్ని సపర్యలు చేసేవాడని ఉంది కాళిదాసు వ్రాతలో, అప్పటికి దశరథుడికి సంతానంలేదు. అందువల్ల ఆశాపం విని - అలాగైనా తనకు సంతానం కలుగుతుందని సంతోషించాడని ఉంది. రామాయణం కవులకు ఖజానా. కవులు ఎవరి శక్తి కొలది వివిధ అంశాలు తీసుకొని కవితలల్లారు. కాళిదాసు లాగానే భవభూతీ వ్రాశాడు.

దశరథుడు రాముడు వనవాసానికి వెళ్లిన నాటినుండీ కౌసల్య అంతఃపురంలో పిచ్చివాడిలా తిరుగుతున్నాడు. అర్ధరాత్రి కలవరిస్తున్నాడు. తెల్ల వారి సేవకులు వచ్చిలేపబోయే సరికి మరణించి ఉన్నాడు. మొదట కౌసల్య సుమిత్రలకీ విషయం తెలిసింది. తరువాత తక్కిన వారికందరికీ తెలిసింది కాన రాజు మరణ సమయంలో ఎవరూ దగ్గర లేరని తెలుస్తుంది.

వశిష్ఠుడికీ మంత్రులకూ తెలిసి భరతుడ్ని పిలవ నంపారు. అతడువచ్చే వరకూ శరీరం చెడిపోగూడదని నూనె గాదెలో పెట్టారు. భరతుని అమ్మమ్మ ఊరు గిరివ్రజపురం ( జరాసంధుని కాలంలో ప్రసిద్ధమైంది) విపాశనదీ తీరాన పెద్దకొండల మధ్య ఉంది. హిమాలయాల సమీపాన కురు జాంగలం దాటిన చోట ఉన్నది ఇప్పుడుదాన్ని కులూలోయ అంటున్నారు. దూతలు అయోధ్యలో విషయం చెప్పలే. చెప్పకూడదని ఆజ్ఞ. వాళ్ళు కేకయరాజు అశ్వపతి రాజ్యం చేరుకొన్నారు. అదే గిరివ్రజపురం. త్వరగా అయోధ్యకు రావాలన్న ఆజ్ఞ వినిపించారు. తాతగారు మంచి గుర్రాలు, బహుమతులు యిచ్చి పంపించారు. భరతుడు తిరిగిరావడానికి 8 రోజులు పట్టింది. రాగానే తండ్రి పాదాలుకు నమస్కరించడం అలవాటు. తల్లి దగ్గర ఉన్నాడేమోనని అక్కడకు వెళ్ళాడు. అక్కడ ఆమె ఒక్కతే ఉంది. తాత క్షేమసమాచారం అడిగింది చెప్పాడు. ఎన్నో ప్రశ్నలు సమాధానాలు ముగిసినై. ఆమెకు వైధవ్య చిహ్నాలేమీ లేవు అంటే ఆకాలం స్త్రీలు కుంకుమ. మాంగల్యం ధరించేవారు కాదా ! అనే అనుమానం కలగక మానదు.

ఏం జరిగింది. ఎవరూ ఆనందంగా కనిపించడంలే. తండ్రిగారేరీ, కౌసల్యాంతః పురంలో ఉన్నారా?. అని అడిగాడు. జన్మించిన ప్రతివాడూ చివరికి ఏమౌతాడో అదే మీ తండ్రికీ జరిగిందని చెప్పింది.

అనగానే భరతుడు మూర్ఛపోయాడు. మహాభారతం కన్నా రామాయణంలో పురుషులే ఎక్కువ దుఃఖిస్తారు. భారతంలో అలా కాదు. కైక భరతుని లేపి నీవు దుఃఖించకు లే అని లేపింది. పట్టాభిషేకమో యజ్ఞమో జరుగుతుందన్న తొందరలోనే వచ్చా! అయ్యో రాజు ఎలా చనిపోయాడు అని విలపించాడు రాముడే అంత్య క్రియలు చేయాలిగా అతడెక్కడున్నాడు! అతడ్ని కలిసి తండ్రి చివరిక్షణాలెలా గడిచాయో తెలుసుకుంటా! నన్నాడు. 'హా రామా! హా లక్ష్మణా అంటూ నీ తండ్రి మరణించాడు. రాముడు వనవాసానంతరం సీతతో వచ్చిననాడు ప్రజలు ఆనందిస్తారులే' అన్నవే అతని చివరి మాటలు అన్నది కైకేయి.

ఇది రెండో అశుభవార్త, ఐతే సీతారాములెక్కడ? అని ప్రశ్నించాడు. వాళ్ళు నారచీరలుకట్టి వనానికివెళ్ళారు. అనగానే భరతుడు కంపించి పోయాడు అది ఎలా జరిగింది చెప్పండి అని ఆవేదనతో అడిగాడు రాముడేం తప్పు చేశాడు ఏధనాన్నైనా దొంగిలించాడా? ఏదైనా హత్య చేశాడా? ఎందుకీ శిక్ష, అతడు అడవికి పోవలసిన అవసరమేమిటి? ఆతృతతో అడిగాడు. నీకు పట్టాభిషేకం జరగాలని నేనే పన్నాగం తయారు చేశాననీ - త్వరగా సింహాసన మధిష్ఠించమనీ, త్వరగా తండ్రి అంత్యక్రియలు ముగించి ముందుకు సాగమని చెప్పసాగింది. ( రామాయణం అయోధ్యా కాండలో 66వ అధ్యాయం చాలా వ్యంగ్యంగా వ్రాయబడింది) ప్రజలు హేళన పూర్వకమైన వ్యంగ్య సంభాషణలకు అలాంటి రచనల్ని చదవటం వల్లనేమో!

ఏకాదశినాడెందుకు తిన్నావంటే ఉల్లిపాయ వాసన పోవడానికన్నాడట - ఇలాంటి వాటిని హాస్యంగా చెబుతుంటారు. దీనికి మూలం రామాయణం అ.కా. 66వ అధ్యాయమే సుమా!

భరతుడు కైకను బాగా నిందించాడు. తండ్రీ, సోదరులు లేని రాజ్యం నాకెందుకు? నీవు అశ్వపతిరాజు కూతురివి కాదు. కుల నాశనం చేసే రాక్షస స్త్రీవి. దేవతల ధేనువు సురభి బక్కచిక్కిన రెండు ఎడ్లు దున్నుతూ వుంటే చూసి అయ్యో కుమారులెంత కష్టపడుతున్నారు అని కన్నీరు కార్చిందట. ఆ కన్నీటి చుక్కలు ఇంద్రునిపై బడ్డాయట, ఇంద్రుడు అమ్మా ఎందుకేడుస్తున్నావ్ అని అడిగాడట. చూడు భూమిపై నా పుత్రులెలా కష్టపడుతున్నారో అని ఆదృశ్యం చూపిందట. లక్షల కొలది పుత్రులున్న సురభి ఇద్దరు కొడుకుల కష్టాన్నే చూడలేకపోతే ఒకే పుత్రుడున్న కౌసల్య ఎంత దుఃఖించాలి? నేను ఇప్పుడే వెళ్తానని భరతుడు లేచాడు. ఒకవేళ రాముడు రాక పోతే నేనూ అడవిలోనే ఉంటానన్నాడు.

భరతుని మాటలు విని కౌసల్య గబగబా వచ్చింది. నాయనా నిరాటంకమైన రాజ్యం వచ్చింది అనుభవించు ఇక కైకేయి నన్ను కూడా నాకొడుకు దగ్గరకే పంపిస్తుంది. లేక పోతే నీవే గెంటెయ్. భరతుడు అమ్మా జరిగినదానిలో నా తప్పేం లేదు నాకేంతెలీదు నన్నెందుకు దూషిస్తావు. ఏ ఒట్టు పెడితే ఆ ఒట్టు అంటూ శపథాలు చేసి కౌసల్యను శాంతింప జేయడానికి ప్రయత్నించాడు.

అప్పుడు భరతుని సమీపించిన వశిష్ఠుడు అయ్యా శోకం ఆపు. తండ్రి కార్యాలు ముగించు. పద్ధతి ప్రకారం అన్ని కార్యాలు ముగించాడు భరతుడు. 10 రోజులు నేలపై పరుండి 12, 13, రోజుల్లో తద్దినాలు పెట్టాడు. 13వ రోజు శత్రుఘ్నుడు ఓదారుస్తుండగా మంథర కనిపించింది. శత్రుఘ్నుడామెనుచావబాదాడు. చంపితే రాముడేమంటాడోనని ప్రాణంతో వదిలిపెట్టాడు. 14వ రోజు ప్రజలు వచ్చి భరతుడ్ని రాజు కమ్మని వేడు కుంటారు. కాని భరతుడు ససేమిరా ఒప్పుకోడు. పదండి రాముని పిల్చుకొద్దాం అని ఖచ్చితంగా చెప్పేస్తాడు.

అంతఃపుర రహస్యాలన్నీ ఏకరవు పెట్టి తల్లి మాటగాని మంత్రుల మాటగాని వినక స్వతంత్రంగా నిర్ణయం తీసుకొన్నాడు వెంటనే అమలు చేయాలనుకున్నాడు. కైక ఎంత దుష్ట, నిశ్చితంగా భరతుడే

రాజ్యమేలేను అని రాముడన్నట్లున్నది కాని. అది సత్యం కాదని తెలుస్తుంది భరతుడలా మాట్లాడలే. రామునిపై అతనికి అచంచల విశ్వాసముంది. అతని ప్రతి పని ప్రతిమాట రామపరమే. రాజ సభ పిలువబడ్డది. ఎవరికీ తనపై చెడు అభిప్రాయంలేదని తెలుసుకొన్నాక - సింహాసనంమీద కూర్చోమని పురోహిత సామంతరాజులు వేడినా అంగీకరింపకనేను రాముని తోడ్కొరావెళ్తున్నాను అనగానే అందరూ అతనితో బయలుదేరారు. సపరివారంగా భరతుడు అరణ్యంలో ప్రయాణించాడు స్త్రీలు రథాలలో వచ్చారు. రాముడాగిన చోట్లనే వీరూ ఆగుతూ ప్రయాణం చేశారు. ప్రతి చోట ప్రజలు భరతుని రాకకు ఆశ్చర్యం అనుమానం వ్యక్తం చేస్తూనే వున్నారు. దూరం నుంచి గుహుడు చూశాడు. ఎందుకీ సైన్యం అబ్బా అని నేరుగా వచ్చి కారణం అడిగేశాడు. భరతడు వివరించాడు - గుహుడు ఆనందం పట్టలేక పోయాడు. ధన్యస్త్వం నత్వయాతుల్యం పశామి జగతీత లే - 2-79-17. నీ జీవితమంతా ధన్యం! చే జిక్కిన రాజ్యాన్ని తిరస్కరించే వారెవరైనా ఉన్నారా! అప్పుడు లక్ష్మణుడన్న మాటలు విను-మేము అయోధ్య విడవగానే రాజు చనిపోతాడు. కౌసల్య సుమిత్రల సంగతి తెలీదు. సుమిత్రకు శత్రుఘ్నుడున్నాడు. కాని కౌసల్యకెవరు? అన్నీ కొర్కొలు తీరగా భరతుడు సుఖించగలడు. వనవాసం ముగించుకొని మేం వస్తామో లేదో' అన్నాడని చెప్పగానే భరతుడు మూర్ఛపోయాడు. తెలివి వచ్చిన తర్వాత భరద్వాజాశ్రమానికి వెళ్ళాడు. 'హతోస్మియది మామేవం భగవాన పిమన్యతే' 2:84-16. రాముడెక్కడ అని అడగ్గానే అక్కడకూడా ఏమైనా చెడు తలపెట్టావా? అని అడిగారు. భరతుడు నివ్వెర పోయాడు మీకు కూడా అనుమానం వచ్చిందంటేనేను చచ్చినట్లే అన్నాడు భరతుడు. భరద్వాజుడానంద పడి వివిధ సత్కారాలు జరగగా అప్సరలు నాట్య మాడారని ఉంది. దుఃఖసమయంలో ఈ విందులు నాట్యాలు ఎబ్బెట్టుగా ఉంది. ఇది మొదట లేక పోయినా తర్వాతి వారు కల్పించి గ్రంథంలో జొనిపి ఉంటారు. అనిపిస్తుంది.

కైకేయి లజ్జితురాలై ఋషి కాళ్లపైబడంది. అప్పుడు భరతా నీవు కైకేయిని నిందించకు. రామ వనవాసం లోక క్షేమానికే అంటాడు. కాని వివరింపడు. ఋషులకు దివ్య దృష్టి ఉంటుంది గదా! అతడు చూపిన దారినే భరతుడు చిత్రకూటం వెళ్లుతాడు. లక్ష్మణుడు దూరం నుంచే ససైన్యంగా వస్తున్న భరతుడ్ని చూసి మనల్ని చంపడానికి భరతుడొస్తున్నాడు అని అంటాడు. చూడు వాడ్ని నే చంపుతా! కైక కళ్లముందే చంపుతానని లేచాడు.

అప్పుడు రాముడు లక్ష్మణా భరతుడు నీకెప్పుడైనా అపకారం చేశాడా! లేకపోతే నీకీ భయమెందుకు? అనవసరంగా అనుమానించకు ఈ రాముని మాటల్లో ఎంతో సద్భావన ఉంది. అలాంటి రాముడు అడవికి వెళ్ళే ముందు - సుసంపన్నమైన రాజ్యానికి ఏకమాత్ర భోక్తగా కైక కొడుకు రాజ్యమేల్తాడు అన్న వాక్యం సరిగాదని తోస్తుంది.

ముసలి రాజు చస్తే తానొక్కడే రాజ్య సుఖమనుభవిస్తాడు. సుమిత్ర, కౌసల్యను పీడిస్తాడని అనలే! నాపై ద్వేషంతో కైక - సుమిత్రా కౌసల్యలను వేధింపవచ్చు అని అనుమానిస్తాడు. అడవికి వెళ్లాలి అన్న ఆజ్ఞ విన్న వెంటనే రామునికి కలిగిన భావోద్రేక మిది. కాని అడవికి వెళ్లి 15 రోజులు బాగా ఆలోచించిన మీదట బాగా ఆలోచించాడు.

అరణ్యంలో కలుసుకున్న సోదరులు ప్రేమతో సంభాషించుకొంటారు. భరతుడ్ని తొడపై కూర్చుండ బెట్టుకుని నీవెలా అడవికి వచ్చావు. తండ్రి దశరథుడు బాగున్నాడా? రాజ్య ప్రజలు బాగానే ఉన్నారను కుంటా అని 50 శ్లోకాల వర్ణన చెబుతాడు. రాజ్యం పనులెలా సాగుతున్నాయి అని అడుగుతాడు. ఈ ప్రశ్న మహా భారతంలో కూడా ఉంది.

మహా భారతంలో ప్రశ్నలు ప్రసంగానుగుణంగా ఉన్నై. ఇక్కడ అన్నీ అలవోకగా చెప్పబడుతూనే ఉంటాయి. ప్రశ్నల కార్య పద్ధతి వచ్చింది రాజులు ఋషుల్ని ఇలాగే ప్రశ్నించారని రఘువంశం. అభిజ్ఞానం శాకుంతలం లాంటి గ్రంథాల్లో ఉన్నై. ఈ సందర్భం అధ్యాయం అనవసరమనిపిస్తుంది. దశరథ నిర్యాణం రాముడెరుగడు. భరతడు పట్టాభిషిక్తుడన్న భావనతోనే మాట్లాడుతున్నాడు.

రాజ్యం విడిచి నెల అయింది. రాజ్యమేల్తున్నాడని తలచి. భరతా! జనం నీతో బాగుంటున్నారా! పిల్లలు తండ్రుల ఆజ్ఞలు పాటిస్తున్నారా? వర్షాలుపడుతున్నాయా! (వైశాఖం అయిపోయింది గనక) రాజ్యం బాగుందా! అని కథానుకూలంగానే ప్రశ్నలు వేస్తాడు.

రాముడు ప్రశ్నలాపిన తర్వాత భరతుడు మెల్లగా తండ్రి మరణవార్త వినిపిస్తాడు. రాముడెంతో దుఃఖిస్తాడు. వన్యఫలాలతో పిండ ప్రధానం చేసి పితృ కార్యం పూర్తి చేస్తాడు. తిరిగి రమ్మని భరతుడు ప్రార్థిస్తాడు. రాజ్యం నీది అనగానే అలాగైతే అది నేను నీకు తిరిగి యిస్తున్నా తీసుకోమన్నాడు భరతుడు.

క్షత్రియుడవైన నీకు జటాధారణ మేమి, వనవాస మేమి? నీకు శోభించదు అన్నా! అన్నాడు భరతుడు. క్వచారణ్యం క్వచక్షేత్రం క్వజటాః క్వచపాలనం ఈ దృశంవ్యాహతంకర్మనభవాన్ కర్తు మర్హసి (2-98-56)

ఇక్కడ రామాయణంలో ఎక్కడా చెప్పబడని విషయం చెప్పబడింది - తమ్ముడూ పూర్వం మన తండ్రి మీ తల్లిని పెండ్లాడినప్పుడు తనరాజ్యం కన్యాశుల్కంగా యిస్తానన్నాడట అని పురాభ్రాతః పితానః సమాతరంతే సముద్వహన్, మాతా మహేస మాంశ్రౌ పీద్రాజ్య శుల్కమనుసత్తం (2:99.2) ఇది సరైనదైతే రాజు రామునకి పట్టాభిషేక ప్రయత్నమెలా చేయగలడు? లేక ప్రక్షిప్త పాఠమా 100 అధ్యాయంలో సంభాషణ కూడా అప్రస్తుతమే. జాబాలి రామునికి వ్యవహార కుశలతనేర్పిన వాక్యాలున్నై. ఇవి మహాభారతాన్ననుసరించిన వేమోననిపిస్తుంది.

రాముడు తన మాటలు వినడంలేదని భరతుడు ఆమరణ నిరశన వ్రతం పూనాడు. అప్పుడు ప్రజలు, వశిష్ఠుడు, అడ్డువచ్చి సర్వసమ్మతితో 'రామ పాదుకలు' సింహాసనంపై పెట్టి 14 సం॥ తర్వాత రాముడు వచ్చేవరకూ భరతుడు రాజ్యభారం వహించేలా నిర్ణయించారు. రాముడు వాడే రత్నపాదుకలు తనతో తెచ్చాడు. రామునికి తొడిగించి మరల తాను తీసుకొని తలపై ధరించాడు. ఒక విషయం ఆలోచించండి! భార్యతోను, సేవచేసే తమ్ముడితోను రాజ్యత్యాగం చేసిన రాముని చరిత్ర శ్రేష్ఠమా! అనాయసంగా లభించిన రాజ్యాన్ని కూడా వదలి తపస్విగా కాలం గడిపిన భరతుని చరిత్ర శ్రేష్ఠమైందా!

తండ్రి మాటకోసం నిలిచినా ఆ తండ్రి మరణించాడు. కైక దీనురాలైంది. రాజ్యం దొరికినా తాను పాలించడానికి సిద్ధంగాలేడు. ప్రతిజ్ఞ చేసినా దానికి ఫలితం లేకపోయింది. ఐతే తన ప్రతిజ్ఞతో రాముడేమి సాధించాడు? ఇదే ప్రశ్న మహాభారతంలోనూ వస్తుంది. భీష్ముని కథ ఇలాంటిదే కదా ప్రతిజ్ఞ వల్ల ఎవరికీ లాభం లేదుగదా! నైతిక విలువలు (Moral values) దేనిపై ఆధారపడతాయి? అది వ్యక్తిగతమా? సమాజకం కోసమా అనే ప్రశ్నలు వస్తాయి. ఈ క్లిష్ట సమస్యలకు అవుననీ కాదనీ సమాధానం చెప్పవలసి ఉంటుంది. నా సందేహం ఇతరులకు తెల్పాలని వ్రాస్తున్నా. ఇంగ్లీషులో దీన్ని 'To have the cake and eat it too' వీటిని తర్కశాస్త్రంలో అశక్యాలన్నారు. అశక్యాన్ని రాముడు చేసిచూపాడు. రాజ్యం విడిచినా అది తనదేనని బండగుర్తి చెప్పాడు. ఎంగిలి కాకుండా భరతుని చేతినుండి నిండుపళ్లేన్ని సురక్షితంగా అందుకున్నాడు.

తిరిగి వెళ్లేటప్పుడు కౌసల్య ఎక్కువ దుఃఖించలే, 14 సం. ఎడబాటు రాసిపెట్టి ఉందికదా! అది తప్పలేదు. రాజ్య వ్యవస్థ చూసి ఊరట చెంది ఉండవచ్చు. (ఇంకా ఉంది)



చిత్రం: అవ్వ

చిత్రకారుడు : కాపు రాజయ్య

MISIMI/మిసిమిRNI Regd.No.45042/90 Telugu Monthly, Hyderabad-500 020. Postal Regd. No.H/SD/191.



చిత్రం: దారానికి పురిపెడుతున్న గొర్రెల కాపరి

చిత్రకారుడు  కాపు రాజయ్య, మెదక్ జిల్లా సిద్దిపేటలో 1925 ఏప్రిల్ 7న జన్మించారు. వీరి చిత్రాలు అనేక ఆలిండియా స్థాయి ప్రదర్శనలలో ప్రదర్శితాలయ్యాయి. లలితకళా అకాడమీ ద్వారా జరిగిన భారతీయ కళా ప్రదర్శనలలో ఈయన చిత్రాలు చెకోస్లవేకియా, హంగెరీ, రుమేనియా, బల్గేరియా, సోఫియా, పెర్త్, ఆస్ట్రేలియా, హవానా, క్యూబా, మెక్సికోలలో పాల్గొన్నాయి. J.N.T.U. వీరిని కళా ప్రవీణ తోను, తెలుగు విశ్వవిద్యాలయం విశిష్ఠ పురస్కారం తోను గౌరవించాయి. వీరు వివిధ కళా ప్రక్రియలలోను, శైలిలలోను ప్రసిద్ధుడు. వీరి చిత్రాలు సృజనాత్మకంగా, తాత్వికంగా, సౌందర్యానుభూతిని కలిగించే విధంగా ఉంటాయి.